మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 15-12-2025 | సంపుటి : 14 | సంచిక :189 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 15-12-2025 | Volume :14 | Issue:189 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066



## మెస్సితో మ్యాచ్ జీవితకాల జ్ఞాపకం

**హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే హైదరాబాద్) :**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సిల మధ్య ఉప్పల్ స్టేడియంలో నిన్న(శనివారం) ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌తో క్రీడాభిమానులంతా ఖుషీ అయిపోయారు. ఈ క్రమంలో ట్విట్టర్ వేదికగా మెస్సికి ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్‌రెడ్డి.

**ప్రపంచానికి చాటి చెప్పాం..**

'మా ఆహ్వానాన్ని మన్నించి, మా హైదరాబాద్ నగరాన్ని ముఖ్యంగా యువతను ఉత్సాహపరిచినందుకు లియోనెల్ మెస్సి, ఫుట్‌బాల్ దిగ్గజాలు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు. మాతో చేరి నిన్న (శనివారం) సాయంత్రం జీవితకాల జ్ఞాపకంగా మార్చినందుకు మా నాయకుడు రాహుల్ గాంధీకి మేము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాం. తెలంగాణ అంటే క్రీడలు, శ్రేష్ఠత, ఆతిథ్యం అని ప్రపంచానికి చాటి చెప్పాం. నగరం అంతటా విధుల్లో ఉన్న అన్ని శాఖల అధికారులు, భద్రతా సిబ్బంది, నిర్వాహకులు, సిబ్బందికి కృత జ్ఞతలు, అభినందనలు తెలియ జేస్తు న్నాం. మా ప్రభుత్వం తరపున, మా అతిథులకు, క్రీడా ప్రేమికులు, అభిమా నులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.





# ఆస్ట్రేలియా బీచ్‌లో కాల్పులు

## 10 మంది దుర్మరణం

**సిడ్నీ డిసెంబర్ 14 (నమస్తే హైదరాబాద్) :** ఆస్ట్రేలియాలోని సిడ్నీ బీచ్‌లో ఉగ్రమూక ఇవాళ(ఆదివారం) జరిపిన కాల్పుల్లో 12 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో యావత్ ప్రపం చం స్పందిస్తోంది. కాల్పుల్ని తీవ్రంగా ఖండిస్తూ, ఆయా దేశాల ప్రధానులు, అధ్యక్షులు బాధితు లకు తమ సంఘీభావం తెలుపుతున్నారు. కాల్పుల ఘటనపై భారత ప్రధాని నరేంద్రమోదీ, భారత విదే శాంగశాఖ మంత్రి జయ శంకర్ సోషల్ మీడియాలో స్పందించారు. హనుక్కా పండుగ మొదటి రోజును జరుపుకుంటున్న యూదులను లక్ష్యంగా చేసుకుని, ఆస్ట్రేలియాలోని బాండి బీచ్‌లో ఈ రోజు జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము. భారత దేశ ప్రజల తరపున, తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ దుఃఖ సమయంలో మేము ఆస్ట్రేలియా ప్రజలకు సంఘీభావంగా నిలబడతాం. ఉగ్రవాదం పట్ల భారతదేశానికి ఏమాత్రం సహనం లేదు. ఉగ్రవాదపు అన్ని రూపాలు.. ప్రదర్శనలకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి తాము మద్దతిస్తాం. అని భారత ప్రధాని నరేంద్రమోదీ తన సందేశంలో పేర్కొన్నారు.అటు, భారత విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్ కూడా ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. బాధిత, మృతుల కుటుంబాలకు తన సానుభూతిని వ్యక్తపరిచారు. ఆస్ట్రేలియా ప్రధాని దిగ్భ్రాంతి

కాగా, బాండి బీచ్‌లో జరిగిన ఉగ్రదాడిపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథనీ అల్బానీజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అక్కడి దృశ్యాలు షాకింగ్‌గా, దిగ్భ్రాంతికరంగా ఉన్నాయని చెప్పారు. పోలీసులు, ఎమర్జెన్సీ సిబ్బంది ప్రాణాలను కాపాడేందుకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీస్ కమిషనర్‌తో, న్యూ సౌత్ వేల్స్ ప్రీమియర్‌తో మాట్లాడానని, పోలీసులతో కలిసి పని చేస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాలు.. ధృవీకరించిన తర్వాత వెల్లడి స్తామని చెప్పారు.

ఆ ప్రాంతంలో ఉన్నవారు పోలీసు సూచనలను పాటించాలని ఆస్ట్రేలియా ప్రధాని ప్రజలకు పిలుపునిచ్చారు. కాగా, ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ దాడిని ఉగ్రవాద దాడిగా ప్రకటించి, దర్యాప్తును వేగవంతం చేసింది.

## తెలంగాణలో భారీ అగ్నిప్రమాదం




**వికారాబాద్ జిల్లా, డిసెంబర్ 14 (నమస్తే హైదరాబాద్) :** వికారాబాద్ జిల్లా ధారూర్ మండల కేంద్రంలోని ఓ ఫర్టీలైజర్ షాప్‌లో ఇవాళ (ఆది వారం) భారీ అగ్నిప్రమాదం జరిగింది. అగ్ని ప్రమాదం ధాటికి మంటలు ఎగసి పడున్నాయి. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో స్థానికులు వెంటనే అప్రమత్తమయ్యారు. నీటితో మంటలను ఆర్పడానికి ప్రయత్ని స్తున్నారు స్థానికులు. ఈక్రమంలో అగ్నిమాపక సిబ్బందికి స్థానికులు సమాచారం అందజేశారు.సంఘటన స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకున్నారు. మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. మరో వైపు పోలీసులు కూడా సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటన విషయా న్ని ఫర్టీలైజర్ షాప్ నిర్వాహకులకు తెలి పారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతు న్నారు. అయితే, ఈ ఘటన జరగడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. షార్ట్ సర్క్యూట్‌తోనే అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో దగ్గరలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కేసీఆర్ అధ్యక్షతన బీఆర్‌ఎస్‌ఎల్‌పీ భేటీ..



**హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే హైదరాబాద్) :** రైతుల నీటి హక్కులపై ఉద్యమానికి ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ సమాయత్తమవుతోంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్‌ఎస్‌ఎల్‌పీ సమావేశం కానుంది. డిసెంబర్ 19వ తేదీన హైద రాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం జరగనుంది. కృష్ణా, గోదా వరి జలాలతోపాటు సాగునీటి ప్రాజె క్టులపై ఈ సమావేశంలో చర్చించ నున్నా రు. అంతేకాకుండా.. తదుపరి నిర్మించబోయే తెలంగాణ ప్రజా ఉద్యమాలకు సంబంధించి పార్టీ విస్తృతస్థా యి సమావేశంలో లోతుగా చర్చించ నుంది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపో తల ప్రాజెక్టుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 91 టీఎంసీలు కేటాయిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కేవలం 45 టీఎంసీలు ఇస్తే చాలని కేంద్రం ముందు దేబరించడం బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడుతుంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 45 టీఎంసీలకు అంగీకరిస్తూ కేంద్రం వద్ద మోకరడం రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని బీఆర్ఎస్ భావిస్తోంది.రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరన్నట్లుగా ఉందని బీఆర్‌ఎస్ చెబు తోంది. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యంగా పాలమూరు - రంగారెడ్డి నల్లగొండ ప్రజల రైతాంగ ప్రయోజనాలు దెబ్బతింటున్న నేపథ్యంలో, తెలంగాణ నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ఉండి కూడా ఒక్కరూ మాట్లాడడం లేదని వ్యాఖ్యానిస్తోంది. ఇంకా చెప్పాలంటే... బీజేపీ.. తెలంగాణ ప్రయోజనాలను గండి కొడుతున్నట్లుగా ఉందని స్పష్టమవుతున్న దని బీఆర్ఎస్ చెబుతుంది. తెలంగాణ రాష్ట్రానికి సాగునీటి విషయంలో కాదు.. కావేరి తదితర నదుల అనుసంధానం పేరుతో ఆంధ్ర రాష్ట్ర జల దోపిడికి సహకరి స్తున్న బీజేపీ విధానాన్ని ఎదుర్కోవాలంటే.. తెలంగాణ సమాజం మరో సారి ప్రత్యక్ష

2లో

## తండ్రి భుజాలపై పోలింగ్ బూత్‌కు చేరిన యువతి



తెలంగాణలో జరుగుతున్న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతంలో ఒక హృదయస్పర్శిగా ఘటన నమోదైంది. రామాయంపేట మండలం పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన ఓ యువతి, శారీరక అంగవైకల్యం ఉన్నప్పటికీ తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టుబట్టారు. ఆమె తండ్రి ఆ యువతిని భుజాలపై మోసుకుని పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చి ఓటు వేయించారు. ఈ ఘటన ఎన్నికల సిబ్బంది నుంచి స్థానిక ఓటర్ల వరకు అందరినీ ఆకట్టుకుంది. ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు ఎంత


2లో

## ముగిసిన మలివిడత పోలింగ్.. ఇక కౌంటింగ్ షురూ.!



**హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణాలో రెండో దశ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. మధ్యాహ్నాం 1 గంటకు పోలింగ్ ముగియాల్సి ఉండగా.. అప్పటికే క్యూలో నిల్చున్న వారిని మాత్రమే ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు ఎన్నికల అధికారులు. ఇక మధ్యాహ్నాం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. నేటి సాయంత్రానికి ఫలితాలు వెల్లడికానున్నాయి ఈ ఎన్నికల్లో అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్తతలు మినహా.. పోలింగ్ అంతా సజావుగా సాగినట్టు తెలుస్తోంది. మొత్తం 4,236 పంచాయతీలుబీ 29,917 వార్డు సభ్యుల పదవులకు ఓటింగ్ జరిగింది. ఇందుకోసం 12,782 మంది సర్పంచ్ అభ్యర్థుల బరిలో నిలవగా.. 71,071 మంది వార్డు సభ్యులు పోటీచేశారు

## ఇదేం చలి బాబోయ్..



**హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే హైదరాబాద్) :** తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత నానాటికీ పెరిగిపోతుంది. తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఉత్తర తెలంగాణ, మధ్య తెలంగాణ, తూర్పు తెలంగాణ, పశ్చిమ తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు, రేపు చలిగాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపారు.అటు ఏపీలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో చలి తీవ్రత తారా స్థాయికి చేరింది. దట్టంగా పొగమంచు అలుముకోవడంతో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కి పడిపోతున్నాయి. శనివారం మినుములూరు 5, అరకులో 5, అరకు 7, పాడేరు 7 డిగ్రీల చొప్పున అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. చలి తీవ్రత నుంచి ఉపశమనం పొందడానికి గిరిజనం చలి మంటలు వేసుకుంటున్నారు. దట్టంగా పొగ మంచు కప్పడంతో రోడ్లపై వాహనదారులు లైట్లు వేసుకుని వెళున్నారు. మరో 3 రోజులు చలి గాలుల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని, చిన్నారులు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## కవితపై జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, డిసెంబర్ 14 (నమస్తే హైదరాబాద్) :**ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో నాయకుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. జగ్గారెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడటానికి అసలు కారణం హరీష్ రావు తో ఉన్న అంతర్గత వైరం అంటూ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కవిత చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయి. అవి పూర్తిగా నిరాధారమైనవి.. హరీష్ రావుతో గొడవపడి నేను పార్టీ మారానంటూ కవిత కట్టుకథలు అల్లుతుంది. నేను పార్టీని వీడటానికి అసలు కారణం హరీష్ రావు కాదు. ఉమ్మడి మెదక్ జిల్లా లో సంగారెడ్డి అభివృద్ధి కోసం నేను పాటుపడుతుంటే.. నన్ను కొందరు టార్గెట్ చేశారు. నా రాజకీయ భవిష్యత్ బాగుండాలని పార్టీ మారాను. మొదటి నుంచి నాకు..

2లో

## నీకు వెన్నుపోటు ఖాయం..

**ఢిల్లీ, డిసెంబర్ 14 (నమస్తే హైదరాబాద్) :** మాజీ మంత్రి హరీశ్‌రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్‌రావుతో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చాలా జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ఏ క్షణంలోనైనా హరీశ్‌రావు వెన్నుపోటు పొడుస్తారని.. ఈ విషయ ంలో కేసీఆర్ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరికైనా సీఎం కావాలని ఉంటుంది కదా అని (హరీశ్‌రావును ఉద్దేశించి) విమర్శలు గుప్పించారు మహేశ్ కుమార్ గౌడ్.సోషల్ మీడియాను కేటీఆర్ మ్యానేజ్ చేస్తున్నారు.. ఢిల్లీలో మహేశ్ కుమార్ గౌడ్ ఇవాళ(ఆదివారం) పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీఆర్‌ఎస్‌కు ఫ్యూచర్ ఉంటే కవిత ఎందుకు బయటకు వచ్చేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కి డబ్బులుండటంతోనే సోషల్ మీడియాను మ్యానేజ్ చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదని.. వారు కళలు కంటున్నారని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్.

డీసీసీ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం..



'తెలంగాణ రాష్ట్ర కేబినెట్ ప్రక్షాళన కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్.

2లో

## కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ఎల్పీ భేటీ..

పోరాటాలే శరణ్యమని బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ భావిస్తున్నారు. 2023 ఏడాది జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడో రాసి అధికారంలోకి వచ్చి ఉంటే.. ఈ పాటికి పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి నీళ్లు అందడం ద్వారా మహబూబ్ నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల ప్రజల ప్రయోజనాలు కాపాడబడేవని బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. కానీ ప్రస్తుతం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం .. ఈ మూడు జిల్లాల ప్రయోజనాల పట్ల పూర్తి నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం వల్ల పూచిక పొల్లంత పని కూడా చేయలేక పోవడం వల్ల ఆ ప్రాంతం ప్రజలు, రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ అగ్రనాయకత్వం ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఈ ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు గడిచినా కూడా, తెలంగాణ రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తుండడంపై ఇంకా తెలంగాణ సమాజం మౌనం వహించ జాలకూడదని ఆ పార్టీ అభిప్రాయపడుతుంది.

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కృష్ణా జలాలలో కేవలం 45 టీఎంసీలు ఒప్పుకోవడం అనేది ఘోరమని అభివర్ణించింది. కాబట్టి సాగునీరు తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను కాపాడే విషయంలో బిఆర్ఎస్ పార్టీ ఎన్నటికీ రాజీ పడబోదని ఆ పార్టీ స్పష్టం చేసింది. కేసీఆర్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఈ కీలక అంశాలపై కూలంకుషంగా చర్చ జరగనుంది. అలాగే అందుకు అనుగుణంగా చేపట్ట బోయే ప్రజా ఉద్యమాల నిర్మాణం, అనుసరించాల్సిన కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణం, జలాల కేటాయింపు, గోదావరి కృష్ణా జలాల విషయంతోపాటు ఆంధ్ర జల దోపిడిపై పోరాడేందుకు.. ఒక ఉద్యమ స్వరూపానికి ఈ సమావేశంలో శ్రీకారం చుట్టడం జరుగుతుంది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది.

మరోవైపు ఏపీ ప్రభుత్వం పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ చేపట్టేందుకు ప్రయత్నించగా.. ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెలంగాణ ప్రభుత్వం తీసుకు వెళ్లింది. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం పక్కన పెట్టింది. తాజాగా పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్ట్‌ను ఏపీ ప్రభుత్వం తెర మీదకు తీసుకు వచ్చింది. దీనిపై సైతం కేంద్రానికి ఫిర్యాదు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీసుకెళ్లారు.

## నీకు వెన్నుపోటు ఖాయం..

డీసీసీ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం పెరిగింది. రాష్ట్ర కేబినెట్‌లోకి నేను వెళ్లే ప్రసక్తే లేదని.. కేవలం ప్రచారం మాత్రమే చేస్తున్నారు. టీపీసీసీ అధ్యక్ష పదవితో చాలా సంతోషంగా ఉన్నాను. రాష్ట్ర మంత్రికి లేని ప్రాధాన్యం టీపీసీసీ అధ్యక్షుడికి ఉంది. మా ప్రభుత్వ ఏర్పాటుకు ముందు కేసీ వేణుగోపాల్ నన్ను మంత్రి పదవి తీసుకుంటావా అని అడిగారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి గురించి సీఎం రేవంత్‌రెడ్డి పట్టుదలతో ఉన్నారు. భవిష్యత్తులో హైదరాబాద్‌తో ఎవరూ పోటీ పడలేని విధంగా అభివృద్ధి చేస్తాం. సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ డెవలప్‌మెంట్‌పై ఓ విజన్ ఉంది. తెలంగాణలో మా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో ఇవ్వడం లేదు' అని వ్యాఖ్యానించారు మహేశ్ కుమార్ గౌడ్.

## తండ్రి భుజాలపై పోలింగ్ బూత్‌కు చేరిన యువతి

ముఖ్యమో ఈ సంఘటన మరోసారి గుర్తు చేస్తోంది.

అనేకమంది ఓటర్లు శారీరకంగా పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నప్పటికీ వివిధ కారణాల వల్ల ఓటింగ్‌కు ఆసక్తి చూపకపోవడం సాధారణం. కానీ ఈ యువతి మాత్రం తన పరిమితులను అధిగమించి పోలింగ్ బూత్‌కు చేరుకుని తన ఓటు హక్కును సఫలీకృతం చేసుకున్నారు. ఆమె ఈ చర్య ద్వారా ఇతర ఓటర్లలో కూడా ఓటు వేయాలనే చైతన్యాన్ని నింపింది. తండ్రి పట్టుదలతో కూడిన సహకారం ఈ ఘటనకు మరింత ప్రత్యేకతను తెచ్చిపెట్టింది. ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనడం ఎంత ముఖ్యమో తెలియజేస్తున్నాయి.

భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ఇచ్చిన ఓటు హక్కు అమూల్యమైనది. దీనిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈ యువతి చర్య సందేశాన్ని ఇస్తోంది. అంగవైకల్యం ఉన్నవారు కూడా సమాజంలో సమాన హక్కులు కలిగి ఉంటారని, వారు కూడా ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావచ్చని ఈ ఘటన నిరూపిస్తోంది. స్థానికంగా ఈ సంఘటనపై చర్చ జరుగుతోంది. ఎన్నికల సంఘం కూడా ఇలాంటి ఓటర్లకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తోంది.

ఈ యువతి చర్య ద్వారా మరోసారి స్పష్టమవుతోంది %-% ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా. ప్రతి ఓటరూ తమ ఓటును సరిగ్గా వినియోగించుకుంటేనే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా ఇతర ఓటర్లకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ఎన్నికల్లో భాగస్వామ్యం పెంచడానికి ఇలాంటి ప్రేరణాత్మక కథనాలు ఎంతో ఉపయోగపడతాయి. ప్రతి ఒక్కరూ ఈ సందేశాన్ని గ్రహించి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆశిస్తున్నాం.

## కవితపై జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

హరీష్ రావుకి ఎలాంటి శత్రుత్వం లేదు. ఆయన రాజకీయాలు వేరు.. నా రాజకీయ వేరు అని అన్నారు. నా పార్టీ మార్పుపై కవిత తప్పువు స్టేట్‌మెంట్స్ ఇస్తుందని ఫైర్ అయ్యారు. ఇకపై కవిత అభిమాన సంఘాలు నాకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో పెట్టడం ఆపేయాలి.. చిల్లర ట్రిక్స్ చేయొద్దు అని హెచ్చరించారు. కేసీఆర్ లేకుంటే అసలు కవిత లేదు. ఎప్పటికైనా ఆమె కేసీఆర్ కూతురుగానే గుర్తింపు ఉంటుంది. మీ కుటుంబ విషయాల్లో నన్ను లాగొద్దు. కవిత తన కుటుంబ సమస్యలు, పార్టీ అంతర్గత విభేదాల్లో హరీష్ రావును ఇరికించే ప్రయత్నం చేస్తుంది. నేను కాంగ్రెస్ లో చేరడానికి ముఖ్య కారణం వైఎస్సార్.

నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యే గా ఉన్నపుడు సంగారెడ్డిలో రెండు మున్సిపాలిటీలను గెలిపించడం చూసి మెచ్చుకొని కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. కంది ఐఐటీ కి పునాది వేసింది వైఎస్సార్. ఐఐటీ కోసం రైతులు ఇచ్చిన భూములకు ఊహించని సహాయం చేశారు. రాజకీయాల్లో నాకు, హరీష్ రావుకు ఎప్పుడూ వార్ నడుస్తూనే ఉంటుంది. ఇకపై కవిత ఇతరుల గురించి మాట్లాడటం కంటే..ముందు తన కుటుంబ రాజకీయాల గురించి ఆలోచిస్తే మంచిదని ఎద్దేవా చేశారు. సీఎం అయితా అని ఎవరైనా మాట్లాడితే నాకు నవ్వొస్తుందని అన్నారు.

## గ్రామ బొడ్రాయి మీద ఒట్టేసి చెప్తున్నా ఏ ఒక్కరోజు అవినీతి చేయలేదు..

### గ్రామ అభివృద్ధి కోసమే పనిచేస్తా
### మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి గెలిపించాలి
### సర్పంచ్ అభ్యర్థి పెద్ది కృష్ణమూర్తి గౌడ్



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి పెద్ది కృష్ణమూర్తి గౌడ్ భారీ ఎత్తున డప్పు చప్పులతో కోలాట బృందంతో గ్రామ ప్రజలతో ఇంటింటి ప్రచారం నిర్వహించి మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలతోటే ఉంటున్నానని తెలిపారు. నేను గ్రామంలో ఏ రోజు అవినీతి పడలేదని. నా సొంత డబ్బులతోనే గ్రామంలో అభివృద్ధి చేశానని అన్నారు. దేవరుప్పుల వాగులో ఇసుక పోవద్దని ఆపితే నా మీద కక్ష కట్టి అక్రమ కేసులు పెట్టారు. గుట్ట తరలించవద్దు అన్నందుకు నోటీసులు పంపించారు. అయినా ఎవరికి భయపడకుండా ఇసుక పోవద్దని ఆపాను పాలకుర్తి నియోజకవర్గం చర్లపాలెం లో సర్పంచి అభ్యర్థిని గెలిపించుకొని




ఝాన్సీ రెడ్డి దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ఎలా గెలిపించుకుంటావని హెచ్చరిస్తున్నాం. గ్రామ బొడ్రాయి మీద ఒట్టేసి చెబుతున్నా ఏ రోజు అవినీతి పడలేదని నా కాడికి వచ్చిన వాళ్లకు న్యాయం చేసిన తప్ప ఏరోజు మాత్రం అవినీతి పడలేదు. గ్రామ ప్రజలారా ఆలోచించండి మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి కృష్ణమూర్తి గౌడ్ తెలిపారు.

## సత్యం, అహింస ఆయుధాలుగా మోదీ, షాలను ఓడిస్తాం.. రాహుల్ గాంధీ



**నమస్తే హైదరాబాద్ :** సత్యం, అహింస ఆయుధాలుగా మోదీని, అమిత్‌షాను ఓడిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. సత్యం గెలవడానికి సమయం పట్టవచ్చు కానీ, అంతిమ విజయం మాత్రం సత్యానిదేనని అన్నారు. సత్యాహింసలతో తాము పనిచేస్తామని చెప్పారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆదివారంనాడు నిర్వహించిన 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్' మెగా ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, ఈసీ అనేది దేశానికే ఈసీ అని, మోదీకి పరిమితం కాదని, ఆ విషయం ఈసీ గుర్తించాలని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కలిసి పనిచేస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎన్నికల కమిషన్‌కు ఇమ్యూనిటీ కల్పిస్తూ ప్రధానమంత్రి మోదీ చట్టం తెచ్చారని, భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చి, అవసరమైతే ఎన్నికల కమిషనర్లపై చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సత్యానికి–అసత్యానికి మధ్య పోరాటం జరుగుతోందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎంత చెబితే అంత అన్నట్టుగా ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తోందని తప్పుపట్టారు. తమకు ప్రజాస్వామిక సిద్ధాంతాలపై నమ్మకం ఉందని, తమ పోరాటానికి సమయం పట్టినా, అంతిమ విజయం సత్యానిదేనని చెప్పారు. సత్యం, అహింస ఆయుధాలుగా మోదీ, అమిత్‌షాను ఓడిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శాంతియుత, ప్రజాస్వామ పంథాలోనే పోరాటం సాగిస్తుందన్నారు. ప్రపంచం సత్యం వైపు చూడదని, అధికారం వైపు చూస్తుందని, అధికారం ఉన్నవాడినే గౌరవిస్తుందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చెబుతున్నారని రాహుల్ విమర్శించారు. ఇది మోహన్ భగవత్ ఆలోచన అని, ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ అని చెప్పారు. ఐడియాలజీ ఆఫ్ ఇండియా, ఐడియాలజీ ఆఫ్ హిందూయిజం తమ సిద్ధాంతమని అన్నారు. ప్రపంచంలోని ప్రతి మతం సత్యమే ప్రధానమని చెబుతుందన్నారు. సత్యానికే అర్థమే లేదని, అధికారమే కీలకమని మోహన్ భగవత్ అంటున్నారని విమర్శించారు. 'సత్యాన్ని ఆచరిస్తూ, సత్యానికి అంటిపెట్టుకుని ఉంటే నరేంద్ర మోదీని, అమిత్‌షాను, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని ఇండియా నుంచి తొలగించవచ్చని ఈ సభావేదిక నుంతి తెలియజేస్తున్నాను' అని రాహుల్ అన్నారు.


## రాంచందర్ రావు ను కలిసిన బిజెపి ఉపసర్పంచ్ వట్టే స్వరూప



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో సూర్యాపేట జిల్లా మామిడాల గ్రామం ఉప సర్పంచ్ గా బిజెపి అభ్యర్థిగా ఘన విజయం సాధించిన వట్టి స్వరూప నాగరాజు లు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు మాట్లాడుతూ దేశంలో బిజెపి తిరుగులేని శక్తిగా ఆర్థిక అభివృద్ధిలో గణనీయమైన వృద్ధి సాధించిందని ప్రధాని నరేంద్ర మోడీ అఖండ భారత దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో బిజెపి ని మరింత పటిష్టం చేయాలని సూచించారు. కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు బిజెపిలో ఉన్నత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు.ఇందులో మేడ్చల్ జిల్లా బిజెపి బిల్డర్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు, సూర్యాపేట జిల్లా బీజేవైఎం జిల్లా నాయకులు సలికంటి నాగరాజు, వట్టే రాజు, పింగిలి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గట్టు మైసమ్మ అమ్మ వారి జాతర జనవరి 25 తేదీ ఖరారు

**ఘట్కేసర్ డిసెంబర్ 14 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఎల్బీనగర్ జూన్, ఘట్కేసర్ సర్కిల్లో గట్టు మైసమ్మ జాతరను జనవరి 25న నిర్వహించుటకు పెద్దలు నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ కుల సంఘాలు ఆధ్వర్యంలో 25వ తేదీ నిర్వహించాలని అధికారిక ప్రకటన చేయడం జరిగింది. ఘట్కేసర్ ప్రజలందరూ జనవరి 25వ తేదీన మైసమ్మ పండుగను జరుపుకోవాలని అని అన్నారు.



## నిర్మల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక

### గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాం రెడ్డి ఆధ్వర్యంలో దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల సోమిరెడ్డి, చింతల దయాకర్ రెడ్డి, కాడబోయిన చిన్న రాజు, వడ్లకొండ కుమార్,ఎండి ముజీర్ , కల్వల రవి, వడ్లకొండ ఆంజనేయులు, మేడ యాదగిరి,బత్తిని మల్లేష్, రాపాక సాగర్, మరి కొంతమంది కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామాలు చేసిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారని అన్నారు. గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక పని కూడా చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయామని అందుకు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని మాజీ మంత్రి దయాకర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నిర్మల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారా బ్రాహ్మణికి అరుదైన గౌరవం, ప్రశంసించిన లోకేష్

**నమస్తే హైదరాబాద్ :** మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ వ్యాపార మ్యాగజైన్ 'బిజినెస్ టుడే' ఏటా ప్రకటించే 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' పురస్కారం ఆమెను వరించింది. వ్యాపార రంగంలో మహిళల నాయకత్వ పటిమను, సంస్థల అభివృద్ధిలో వారి పాత్రను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేస్తారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ విస్తరణ, బ్రాండ్ విలువను పెంచడం, రైతులతో అనుసంధానం కావడం వంటి అంశాల్లో బ్రాహ్మణి తనదైన ముద్ర వేశారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటూ, ఆధునిక సాంకేతికతను జోడిస్తూ సంస్థ పురోగతిలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కృషికి గుర్తింపుగానే ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. ఈ విజయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా తన భార్యను అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. "భర్తగా గర్విస్తున్నాను.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ డిస్టిక్ వైస్ చైర్మన్గా దారావత్ వెంకటేష్ నియామకం



**పోచారం డిసెంబర్ 14 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఎల్బీనగర్ జోన్, పోచారం సర్కిల్, చౌదరిగుడ ఓయూ కాలనీలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిటీ మేడ్చల్ జిల్లా డిస్టిక్ వైస్ వైస్ చైర్మన్ గా దారావత్ వెంకటేష్ కు నియామక పత్రాన్ని స్టేట్ జనరల్ సెక్రెటరీ జితేందర్ సింగ్ రాణా చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని, తనను నియమించిన రాష్ట్ర జిల్లా చైర్మన్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో తీపిరెడ్డి వెంకట్ రెడ్డి మేడ్చల్ జిల్లా ప్రెసిడెంట్ ఎడ్యుకేషన్ వింగ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మమ్మద్ ఇబ్రహీం, మక్సుద్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ, సయ్యద్ బషీరుద్దీన్ మేడ్చల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ, నర్సింగరావు ఘట్కేసర్ మండల్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న రామంతపూర్ డివిజన్ బిజెపి నాయకులు బండారు వెంకట్రావు



**ఉప్పల్ , డిసెంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** హరిహరపుత్ర శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వెంకట సాయి నగర్ రామంతపూర్ భగాయత్ లో గోపాల్ గురుస్వామి గోపాల్ గురుస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగినది. పూజా కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి నాయకులు బండారు వెంకట్రావు, సర్వ సత్తన్న, సంకూరి కుమారస్వామి, వేముల తిరుపతయ్య, కల్మ కల్లా లింగం, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గురుస్వామి, బాబు యాదవ్ గురుస్వామి, నారాయణ గురు స్వామి, కీర్తి, తదితర అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌పై కేంద్రం కీలక సమాచారం.



**నమస్తే హైదరాబాద్):** ఆపరేషన్ కగార్‌తో కేంద్రం పూర్తిస్థాయిలో సక్సెస్ అయినట్లేనా..? ఇప్పటిదాకా ఎంతమందిని అంతమొందించారు..? ఎంతమంది లొంగిపోయారు..? రంగంలోకి దిగిన దర్యాప్తు సంస్థలు ఇప్పటిదాకా జప్తు చేసిన నక్సల్స్ ఆస్తులెంత..? ఈ విషయాలన్నింటికీ ఓ క్లారిటీ అయితే వచ్చింది..!దశాబ్దాల మావోయిస్టు ఉద్యమం ఇక గత చరిత్రగానే మిగిలేలా ఉంది. దేశంలో మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్ర హోంశాఖ పెట్టుకున్న టార్గెట్‌కి ముందే అగ్రనాయకత్వం కథ దాదాపుగా ముగిసింది. మావోయిస్టు అగ్రనేత హిడ్మా ఎన్‌కౌంటర్ సహా పలువురు కీలక నేతలు లొంగిపోవడం చూస్తుంటే.. 60 ఏళ్ల సుదీర్ఘ సాయుధ పోరాటానికి తెరపడినట్లే కనిపిస్తోంది. అయితే%ొ% వచ్చే ఏడాది నాటికి దేశాన్ని నక్సల్ రహితంగా మార్చాలన్న లక్ష్యంతో వివిధ దర్యాప్తు సంస్థలు సంయుక్తంగా జరిపిన దాడుల్లో 92 కోట్ల రూపాయల విలువైన ఆస్తులను జప్తు చేసినట్లు లేటెస్ట్‌గా కేంద్రం ప్రకటించింది.

ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టుల ఆర్థిక మూలాలను కేంద్రం దెబ్బతీసింది. జాతీయ దర్యాప్తు సంస్థ %చీ×ూ% రూ. 40 కోట్లు, ఢిల్లీ పోలీసు అధికారులు రూ. 40 కోట్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ. 12 కోట్ల విలువైన నక్సల్స్ ఆస్తులను జప్తు చేశాయి. ఇక 2014లో 126 జిల్లాలు నక్సల్ ప్రభావిత ప్రాంతాలుగా ఉండగా.. 2025 నాటికి కేవలం 11 జిల్లాలే మిగిలాయి. ఈ ఏడాది సుమారు 317 మంది నక్సలైట్లు హతమయ్యారు. అలాగే 862 మంది అరెస్టు కాగా.. మరో 1,973 మంది తుపాకులను వదిలి లొంగిపోయారు. అదేవిధంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రం అభివృద్ధి పనులు కూడా చేపట్టింది. 20వేల 815 కోట్ల రూపాయల విలువ చేసే 17,589 కిలో మీటర్ల రోడ్లు వేయించింది. వివిధ ప్రాంతాల్లో బ్యాంకులు, పోస్టాఫీసులు, మొబైల్ టవర్ల నిర్మాణం చేపట్టారు. నక్సలిజం విషపూరితమైన పాముః అమిత్ షాఈ నేపథ్యంలోనే మావోయిస్టులపై మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా. నక్సలిజం అంటూ ఆయుధాలు పట్టినవాళ్లకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. నక్సలిజం విషపూరితమైన పాము వంటిలాంటిదని%ొ% దాన్ని అంతం చేసిన తర్వాతే అభివృద్ధిలో కొత్త అధ్యాయం మొదలవుతుందని స్పష్టంచేశారు. వచ్చే ఐదేళ్లలో ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌ను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన గిరిజన ప్రాంతంగా తీర్చిదిద్దాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలిపారు.

## ఏల సుందర్ ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి

కాంగ్రెస్ పార్టీ మాయ మాటలకు మోసపోవద్దు
బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేస్తే గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది
మాజీ మంత్రి ఎర్రబెల్లి





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్అభ్యర్థి ఏల సుందర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విచ్చేశారు. వారికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు డప్పు చప్పులతో కోలాట బృందంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి ఏల సుందర్ ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామానికి ఎన్నో సేవలు చేశాడని. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ఏల సుందర్ ను గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో పేద ప్రజలను మోసం చేశారని ఎన్నో మాయమాటలు చెప్పారని తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ మోసాలకు మోసపోవద్దని గ్రామ ప్రజలకు తెలిపారు. మీ అందరికీ నేనున్నానని మీకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఏల సుందర్ ను గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్. గ్రామ పార్టీ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### తీగల పరశురాములు కత్తెర గుర్తుకు ఓటేసి

# భారీ మెజారిటీతో గెలిపించాలి

ఉద్యమకారుడుకి ఒక్కసారి అవకాశం ఇవ్వండి
శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాల వేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు





**దేవరుప్పుల , డిసెంబర్ 14(నమస్తే హైదరాబాద్):** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం లో ఈనెల 17న జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గొల్లపల్లి గ్రామానికి విచ్చేశారు. స్టేజి వద్ద ఉన్న తెలంగాణ ఉద్యమ నాయకుడు శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాల వేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పులతో కోలాట బృందంతో జై తెలంగాణ అంటూ గొల్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తీగల పరశురాములు గెలుపు కోసం ఎర్రబెల్లి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామానికి సేవ చేయడానికి మీ ముందుకు వచ్చిన తెలంగాణ ఉద్యమ నాయకుడు తీగల పరశురాములుకు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఉద్యమకారుడికి ఒక్క అవకాశం ఇవ్వండి అని అన్నారు తీగల పరశురాములును సర్పంచ్ గా గెలిపించుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాడని వారికి తోడుగా నేనుంటానని మాట ఇచ్చిన మాజీ మంత్రి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సత్యనారాయణ బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంది

కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నీ గెలిపిస్తే గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది
మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి






**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):**దేవరుప్పులమండలంకామరెడ్డిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చింత చంద్రయ్య కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, రహదారులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న కార్యాచరణను ప్రజలకు వివరించారు.గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి తమ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు గ్రామ యువకులు , గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ బీచ్ రోడ్డుపై ఘనంగా జరిగిన నేవీ మారథాన్

**నమస్తే హైదరాబాద్)**విశాఖపట్నంలో నేవీ డే వేడుకల సందర్భంగా ఆదివారం ఉదయం బీచ్ రోడ్డుపై నిర్వహించిన 'నేవీ మారథాన్' అద్భుతంగా సాగింది. ఈ కార్యక్రమం నగరవాసులకు, భారతీయ నౌకాదళ సిబ్బందికి ఒక ఉత్సాహభరితమైన అనుభవాన్ని అందించింది. సముద్ర తీరాన్ని అద్దిన ఆహ్లాదకరమైన వాతావరణంలో వేలాది మంది రన్నర్లు పాల్గొనడం ఈ కార్యక్రమానికి మరింత రంగు అద్దింది. నేవీ డే సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ మారథాన్ ఈ ఏడాది కూడా

5లో

# పల్లెర్ల సంధ్యారాణినీ భారీ మెజారిటీతో గెలిపించాలి మాజీ మంత్రి

బ్యాట్ గుర్తుకు ఓటు వేయండి
ఎర్రబెల్లి దయాకర్ రావుకు మంగళ హారతులతో స్వాగతం పలికిన కొత్త మాధవి







**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం నిర్మల గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పల్లెర్ల సంధ్యారాణి గెలుపు కోసం జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాం రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విచ్చేశారు వారికి గ్రామ ప్రజలు భారీ ఎత్తున ర్యాలీ తీసి వాడవాడనా తిరిగి డప్పు చప్పులతో కోలాట బృందంతో మంగళ హారతులతో కొత్త మాధవి ఘన స్వాగతం పలికారు. మాజీమంత్రి దయాకర్ రావు ఇంటింటి ప్రచారం నిర్వహించి మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని నిర్మల గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామాలు అన్ని విధుల అభివృద్ధి చెందింది అంటే బిఆర్ఎస్ పార్టీతోనే అని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామాలలో ఒక్క పని కూడా చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో ప్రజలను మోసం చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మకుండా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పల్లెర్ల సంధ్యారాణి బ్యాట్ గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి చేశాం ..!

కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాయ మాటలకు మోసపోవద్దు
బిఆర్ఎస్ బిజెపి పార్టీల బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పానుగంటి గిరి కత్తెర గుర్తుకు ఓటు వేయాలి మాజీ మంత్రి ఎర్రబెల్లి







**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం పెద్దమదుర్ గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల్లో బాగంగా బిఆర్ఎస్, బిజెపి పార్టీలు బలపర్చిన అభ్యర్థి పానుగంటి గిరి గెలుపు కోరుతూ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్దమదూర్ గ్రామంలో డప్పు చప్పులతో కోలాట బృందంతో జై తెలంగాణ అంటూ భారీ ఎత్తున ర్యాలీ తీసి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ.ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలన సాగుతుంది. రెండేళ్లలో పెద్దమదుర్ గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వంలో తట్టెడు మట్టి పోసిందే లేదు. అదే బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపి దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలవడం జరిగిందన్నారు, రైతు భరోసా, రైతు భీమా, యూరియా వంటివి ఏర్పాటులో కాంగ్రెస్ విఫలం అయ్యిందన్నారు. పెద్దమదుర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే బబ్బురి శ్రీకాంత్ గౌడ్ నేతృత్వంలో అనేక హామీలు పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు, గ్రామ కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, డిసెంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** మెడికల్ ఎడ్యుకేషనల్ అండ్ నేచర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఉప్పల్ లో నిర్వహించిన మిని క్రిస్మస్ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెడికల్ ఎడ్యుకేషనల్ అండ్ నేచర్ సర్వీసెస్ వారికి అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. మీన్స్ మెంటల్ హెల్త్ కేర్ మీన్స్ ఎల్డర్ కేర్ హోమ్ నుండి దుస్తువులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియాకు అండగా ఉంటామని ప్రకటించిన ప్రధాని మోదీ!





**నమస్తే హైదరాబాద్ :** ఆస్ట్రేలియా సిడ్నీలోని బోండి బీచ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం (డిసెంబర్ 14, 2025) తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాలకు ప్రధాని మోదీ తన సంతాపాన్ని తెలియజేశారు. ఆస్ట్రేలియా పౌరులకు ప్రధాని మోదీ సంఘీభావం ప్రకటించారు.

ఈ ఉగ్రవాద దాడికి సంబంధించి ప్రధాని మోదీ సోషల్ మీడియా %శ%లో ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. "ఆస్ట్రేలియాలోని బోండి బీచ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ దాడిలో, యూదుల పండుగ హనుక్కా మొదటి రోజు జరుపుకుంటున్న ప్రజలను ఉగ్రవాద కుట్ర లక్ష్యంగా చేసుకుంది" అని ఆయన రాశారు. ఉగ్రవాద దాడిపై భారతదేశం తరపున సంతాపం ప్రకటిస్తూ, 'ఈ భయంకరమైన ఉగ్రవాద దాడిలో తమ ప్రియమైన వారిని శాశ్వతంగా కోల్పోయిన అన్ని కుటుంబాలకు భారత ప్రజల తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆస్ట్రేలియాకు భారతదేశం మద్దతును పునరుద్ఘాటించారు. "ఈ దుఃఖ సమయంలో ఆస్ట్రేలియా ప్రజలకు పూర్తి సంఘీభావంగా నిలుస్తాము. భారతదేశం ఉగ్రవాదం పట్ల సహించేలేదని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అన్ని రూపాలు, వ్యక్తీకరణలకు మద్దతు ఇస్తుంది" అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు, భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ కూడా సిడ్నీ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి ఆయన తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ఎక్స్-పోస్ట్‌లో పేర్కొన్నారు.సిడ్నీలోని బోండి బీచ్‌లో జరిగిన సామూహిక కాల్పులను ఆస్ట్రేలియా అధికారులు ఉగ్రవాద దాడిగా ప్రకటించారు. ఈ దాడిలో పది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారు. యూదుల పండుగ హనుక్కా జరుపుకోవడానికి బోండి బీచ్‌లో 1,000 మందికి పైగా ప్రజలు గుమిగూడినట్లు సమాచారం. కాల్పులు జరిపిన వారిలో ఒకరని భావిస్తున్న వ్యక్తి కూడా మరణించగా, రెండవ కాల్పులు జరిపిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. ఇదిలావుంటే, సిడ్నీ ఉగ్రవాద దాడిలో పాకిస్తాన్‌తో సంబంధాలు బయటపడినట్లు తెలుస్తోంది. సీనియర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఒకరు తెలిపిన వివరాలను ప్రకటించారు. కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకరిని సిడ్నీలోని బోనీరిగ్‌కు చెందిన నవీద్ అక్రమ్‌గా గుర్తించారు. అతను పాకిస్తాన్‌లోని లాహోర్ నివాసి. కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా ఆదివారం సాయంత్రం 24 ఏళ్ల నవీద్ అక్రమ్ ఇంటిపై పోలీసులు దాడి చేశారు. సోషల్ మీడియా ప్రకారం, లాహోర్‌కు చెందిన 24 ఏళ్ల నవీద్ అక్రమ్ సిడ్నీలోని అల్-మురాద్ ఇన్‌స్టిట్యూట్‌లో చదువుతున్నాడు.వైరల్ వీడియో ప్రకారం, దాడి చేసిన వ్యక్తి నవీద్ అక్రమ్ అని, అతను నిరాయుధుడిగా ఉన్నాడని, అయితే అతను అక్కడి నుండి పారిపోయిన తర్వాత మరిన్ని కాల్పులు జరిపాడని తెలుస్తోంది. ప్రస్తుతం రెస్క్యూ బాంబు డిస్పోజల్ యూనిట్ వాహనంపై పని చేస్తోందని పోలీసులు తెలిపారు. బోండిలోని కాంప్‌బెల్ పరేడ్‌లో ఒక వాహనంలో అనేక ఇంప్రూవైజ్డ్ పేలుడు పరికరాలు కనుగొన్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. "ఆయుధాల రకం%ొ% సంఘటన స్థలంలో కనుగొన్న మరికొన్ని విషయాలు, మరణించిన నేరస్థుడికి సంబంధించిన కారులో ఒక అధునాతన పేలుడు పరికరాన్ని కనుగొన్నాము" అని కమిషనర్ లాన్యన్ అధికారికంగా ప్రకటించారు. "ఇది ప్రతీకారం తీర్చుకునే సమయం కాదు, పోలీసులను వారి పని చేయనివ్వాల్సిన సమయం ఇది" అని %చీూఔ% పోలీస్ కమిషనర్ మాల్ లాన్యన్ అన్నారు.

# ఏపీ ప్రజలకు అదిరే గుడ్‌న్యూస్.. ప్రభుత్వం నుంచి కీలక ప్రకటన




**నమస్తే హైదరాబాద్):** ఇంటిపై సౌర విద్యుత్ తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సూర్యఘర్ యెజన పథకాన్ని గతంలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కూడా సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలంటే కేంద్రం భారీగా రాయితీ ఇస్తోంది. అంతేకాకుండా బ్యాంకుల నుంచి లోన్లు కూడా ఇప్పిస్తుంది. మీ ఇంటికి అవసరయ్యే విద్యుత్‌ను మీరు దీని ద్వారా ఉత్పత్తి చేసుకోవచ్చు. అయితే ఈ పథకం అమల్లో ఏపీ ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. తాజాగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కీలక ప్రకటన చేశారు. దళితులు,గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలకు ఈ పథకాన్ని ఉచితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఎస్సీ, ఎస్టీలకు ఉచితంఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించనుండగా.. బీసీలకు పెద్ద మొత్తంలో రాయితీ కల్పించనున్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే సచివాలయాన్ని సందర్శించి కూడా దరఖాస్తు పెట్టుకోవచ్చని సూచించారు. కేంద్ర ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా కోటిమందికి ఈ పథకం వర్తింపచేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలిపారు.రాయితీ ఎలా..? ఈ పథకం ద్వారా మీ ఇంటిపై సౌర విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని అనుకుంటే కేంద్ర ప్రభుత్వం రాయితీ అందిస్తుంది. ఉదాహరణకు మీరు 3 కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలంటే రూ.1.50 లక్షలు ఖర్చు అవుతుందని అనుకుంటే.. అందులో రాయితీ ద్వారా మీకు రూ.70 వేలు అందుతాయి. ఇక మిగతా సొమ్ము మీరు పెట్టుకుని ఏర్పాటు చేసుకోవాలి. వెబ్ సైట్‌లోకి వెళ్లి అప్లికేషన్ పెట్టుకుంటే అధికారులు మీకు అనుమతి మంజూరు చేస్తారు.

# బకాయిలు గట్టెక్కేదెలా'ఎన్టీఆర్ వైద్య సేవ'ను వెంటాడుతున్న కష్టాలు




**ట్రస్టుకు రుణాలు ఇవ్వలేమన్న బ్యాంకులు**

**నెట్‌వర్క్ ఆస్పత్రుల బకాయిల చెల్లింపునకు రూ.3 వేల కోట్ల రుణం కోరిన అధికారులు**

**రెండు సార్లు బ్యాంకర్లతో భేటీ**

**ష్యూరిటీ లేకపోవడంతో బ్యాంకర్ల నిరాకరణ**

**ఆస్తి, ఆదాయం, హామీ, తనఖాపై ప్రశ్నలు**

**వాస్తవానికి ఆస్పత్రుల బకాయిలు 2,400 కోట్లే**

**జగన్ ప్రభుత్వంలో 600 కోట్లు 'బదలాయింపు'**

**రుణం భారమంటున్న నిపుణులు**

**ఆస్పత్రులతో మాట్లాడుకుని వాయిదాల్లో చెల్లించాలని సూచన**

**నమస్తే హైదరాబాద్ :** ఒకవైపు గతానికి మించి సంక్షేమ పథకాల అమలు, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు.. రెండింటికీ భారీగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి. దీనికితోడు గత జగన్ ప్రభుత్వంలో అడ్డగోలుగా చేసిన అప్పులు, వాటి వడ్డీల భారం. వెరసి.. కూటమి ప్రభుత్వానికి 'ఆర్థిక' సమన్వయంలో కష్టాలు ఎదురవుతున్నాయి. కొన్ని పథకాలకు ఒక్కోసారి నిధులు కేటాయించలేని దుస్థితి. దీంతో పథకాలు నడవాలంటే కొత్త రుణాలు తీసుకోకతప్పని పరిస్థితి. నెట్‌వర్క్ ఆస్పత్రుల బకాయిల చెల్లింపు కోసం ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు అధికారులు రూ.3 వేల కోట్లు అప్పు తేవాలనుకున్నారు. బ్యాంకర్లతో రెండుసార్లు సమావేశమయ్యారు. తొలి భేటీలో రెండు బ్యాంకులు సానుకూలంగా స్పందించాయి. కానీ రెండో సమావేశంలో రుణం ఇచ్చేందుకు బ్యాంకర్లు ససేమిరా అన్నారు. 'ట్రస్టుకు రుణాలు ఇవ్వడం సాధ్యం కాదు. పైగా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టుకు ఆస్తులు లేవు. వచ్చే ఆదాయమూ లేదు. ఒక వేళ రుణాలు ఇచ్చినా తిరిగి ఎలా చెల్లిస్తారు? ప్రభుత్వం కూడా ష్యూరిటీ ఇవ్వడం లేదు. ఒకవేళ అది హామీ ఇవ్వాలన్నా సాధ్యంకాదు. ఇప్పటికే ప్రభుత్వం ద్రవ్య జవాబుదారీ–ఆర్థిక నిర్వహణ (ఎఫ్ఆర్‌బీఎం) పరిమితికి చేరువైంది. పోనీ నెట్‌వర్క్ ఆస్పత్రుల ఆస్తులు తాకట్టు పెడతారా..? అందుకు అవి అంగీకరిస్తాయా' అని ప్రశ్నించారు. వీటికి అధికారులు సమాధానం చెప్పలేకపోయారు. నెట్‌వర్క్ ఆస్పత్రుల బకాయిలు చెల్లించడం ప్రశ్నార్థకంగా మారింది.


అవగాహన లేకుండా హామీ..

సాధారణంగా ప్రభుత్వంలో పనిచేసే అధికారులు.. ఏదైనా హామీ ఇచ్చే సమయంలో సాధాసాధ్యాలను పరిశీలించిన తర్వాత ముందుకెళ్తారు. కానీ ట్రస్టులకు బ్యాంకులు రుణాలు ఇస్తాయా ఇవ్వవా అన్న విషయంలో కనీస అవగాహన లేకుండా.. అప్పు తెచ్చి రెండు నెలల్లో బకాయిలు చెల్లిస్తామని ఆరోగ్య శాఖ, వైద్య సేవ ట్రస్టు అధికారులు నెట్‌వర్క్ ఆస్పత్రులకు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకే స్పెషాలిటీ ఆస్పత్రుల అసోసియేషన్ (ఆషా) సమ్మె విరమణకు అప్పట్లో అంగీకరించింది. ఇప్పుడు బ్యాంకర్ల తీరుతో పరిస్థితి తలకిందులు కావడంతో ట్రస్టు అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అప్పుల కోసం బ్యాంకర్లతో మాట్లాడుకోవాలని ట్రస్టుకు సూచించిన ఆర్థిక శాఖ.. తిరిగి చెల్లించే విషయంలో హామీ ఇవ్వకపోవడంతో బ్యాంకర్లు.. రుణమివ్వడానికి నిరాకరించాయి.

ట్రస్టు సొమ్ము ఏపీ మెర్క్‌కు..వాస్తవానికి నెట్‌వర్క్ ఆస్పత్రుల బకాయిలు రూ.2,400 కోట్లే. కానీ ట్రస్టు అధికారులు ఏపీ మెర్క్(ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య–పరిశోధన కార్పొరేషన్)కు చెల్లించాల్సిన రూ.600 కోట్లను కూడా కలిపి మొత్తం 3వేల కోట్లు రుణంగా తీసుకోవాలని భావించారు. గత జగన్ ప్రభుత్వం కొత్త మెడికల్ కాలేజీల కోసం ఏపీ మెర్క్‌ను ఏర్పాటు చేసింది. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు (అప్పటి ఆరోగ్యశ్రీ ట్రస్టు)లో రోగుల కోసం కేటాయించిన నిధుల్లో 15 శాతాన్ని.. అంటే రూ.600 కోట్లకుపైగా ఈ కార్పొరేషన్‌కు బదలాయించింది. ఫలితంగా ప్రభుత్వాస్పత్రుల్లో పేద రోగులకు అందించే వైద్యం నాణ్యత తగ్గిపోయింది. కొత్త మెడికల్ కాలేజీల కోసం రోగులను నిర్లక్ష్యం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ట్రస్టు నుంచి ఏపీ మెర్క్‌కు ఒక్క రూపాయి కూడా బదలాయించలేదు. అయితే అప్పట్లో ఇచ్చిన 600 కోట్లను కూడా కలిపి ట్రస్టు అధికారులు రూ.3 వేల కోట్ల బకాయిలు చూపిస్తున్నారు. ఆస్పత్రులకు ఇవ్వాల్సిన 2,400 కోట్లలోనూ అధిక మొత్తం బకాయిలు (రూ.1,500 కోట్లు) టాప్–50 ఆస్పత్రులకే చెల్లించాల్సి ఉంది. వీటికోసం రుణం తీసుకోవడం కంటే.. వాటితో చర్చించి.. నిర్దిష్ట సమయంలోగా సర్దుబాటు చేస్తామని ఒప్పందానికి రావాలని నిపుణులు సూచిస్తున్నారు.రోగులకు తొలి ప్రాధాన్యం..మరోవైపు.. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికి రోగులకు సేవల విషయంలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం లేదు. రోగులకు ఇబ్బందులు ఎదురుకాకూడదనే.. ప్రతి నెలా ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టుకు దాదాపు రూ.300 కోట్ల వరకూ విడుదల చేస్తోంది. నెట్‌వర్క్ ఆస్పత్రులు సమ్మె విరమించిన తర్వాత క్రమం తప్పకుండా వాటి ఖాతాల్లో నిధులు జమవుతున్నాయి. ఈ నేపథ్యంలో బకాయిల విషయంలోనూ తొలుత చిన్న ఆస్పత్రులకు చెల్లింపులు జరిపి.. పెద్ద ఆస్పత్రులకు వాయిదాల రూపంలో చెల్లించడం ద్వారా ఆర్థిక భారం తగ్గించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ తో క్రికెట్ మ్యాచ్ ను తిలకించిన గడ్డం రవికుమార్







**ఉప్పల్, డిసెంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** ప్రపంచ దిగ్గజ ఫుట్ బాల్ ఆటగాడు మెస్సీతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జట్ల జరిగిన ఫుట్ బాల్ మ్యాచ్ సందడిగా జరిగింది.ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం రాత్రి జరిగిన ఈ మ్యాచ్ కు రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, యువ కాపు నాడు వైస్ ప్రెసిడెంట్ గడ్డం రవికుమార్ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చందర్ రెడ్డిలతో కలిసి క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు.వీరే కాకుండా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర మంత్రులతో నూ స్టేడియంలో కలువడం, వారితో కలిసి మ్యాచ్ చూడటం చాలా ఆనందంగా ఉందని గడ్డం రవికుమార్ పేర్కొన్నారు.హైదరాబాద్ లో ఫుట్ బాల్ మ్యాచ్ సూపర్ సక్సెస్. సీఎం రేవంతన్న పాలనలో తెలంగాణ క్రీడా హబ్ ఏర్పాటు ఖాయమని అన్నారు.
మన ఆటలు హైదరాబాద్ లోనే కాదు.. ఇక నుంచి ప్రపంచంలోనే పోటీ పడదాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# చిల్కానగర్ డివిజన్ లో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

## –చిల్కానగర్ డివిజన్లో 100% పనులు పూర్తి చేస్తా: కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, డిసెంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆదివారం చిల్కానగర్ డివిజన్ లోనీ శివాలయం ప్రాంతంలో జరుగుతున్న డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పర్యవేక్షించారు. అనంతరం డివిజన్ మాజీ అధ్యక్షులు చేర్యాల శ్రీనివాస్ శివాలయం వెనకాల వీధులలో నూతన స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ లు, సీసీ రోడ్లు బాగా దెబ్బతిన్నాయని బస్తీ వాసులతో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కి తెలపడం జరిగింది. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహమూద్, సైనాజ్ చిల్కానగర్ మర్రిచెట్టు ప్రాంతంలో అదేవిధంగా ప్రభుత్వ పాఠశాల సమీపంలో గల స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్లు, సిసి రోడ్లు బాగా దెబ్బతిన్నాయని బస్తీ వాసులతో కలిసి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ కి చూపించడం జరిగింది. అనంతరం గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి ఏఈ. రాధిక తో మాట్లాడుతూ వెంటనే ఆయా ప్రాంతాల్లో నూతన సీసీ రోడ్ల కొరకు, స్టార్మ్ వాటర్ డ్రైన్ల కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కొకొండ జగన్ ,మాస శేఖర్, పరునంది నర్సింగ్ రావు, షఫీ,హనీఫ్,సుందర్,రామచందర్,శ్యామ్ బంటి, బస్తీ వాసులో, బస్తీ మహిళలు పాల్గొన్నారు.

# ప్రతీ బస్తీని అభివృద్ధి బాటలో నడిపించడమే ప్రజాపాలన ప్రథమ లక్ష్యం : నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, డిసెంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ బాబానగర్ కాలనీలో చాలా కాలం నుండి ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో 22 లక్షల నిధులు మంజూరు కావడంతో బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా మల్లాపూర్,నాచారం కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్,బండారం శ్రీకాంత్ గౌడ్ ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది,కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి బస్తిని అభివృద్ధి బాట లో నడిపించడమే ప్రజా పాలన ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవధిలో మల్లాపూర్ డివిజన్ కు కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బాబానగర్ వాసులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,సేవాదళ్,మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, సెల్,మహిళా, ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

---

అందరి దృష్టిని ఆకర్షించింది. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్, తూర్పు నౌకాదళ కమాండ్ అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఉదయం సూర్యోదయ సమయంలోనే బీచ్ రోడ్డు రన్నర్లతో నిండిపోయింది. వివిధ విభాగాల్లో నమోదు చేసుకున్న పాల్గొనేవారు ఉత్సాహంతో పరుగులు పెట్టడం దృశ్యం ఆకట్టుకునేలా ఉంది. నేవీ అధికారులు, సిబ్బంది కూడా తమ యూనిఫాం ధరించి ఈ మారథాన్‌లో చురుకుగా పాల్గొన్నారు.ఈ మారథాన్‌లో నగరంలోని అన్ని వయసుల వారు, వివిధ వృత్తులకు చెందినవారు భాగస్వాములయ్యారు. కుటుంబ సమేతంగా వచ్చినవారు, యువత, విద్యార్థులు, ఫిట్‌నెస్ ప్రియులు ఈ కార్యక్రమంలో ఉత్సాహం చాటారు. సముద్ర గాలులు, బీచ్ రోడ్డు అందాల మధ్య పరుగెత్తడం పాల్గొనేవారికి ఒక విశిష్టమైన అనుభూతిని కలిగించింది. ఈ కార్యక్రమం ద్వారా ఫిట్‌నెస్ పట్ల అవగాహన పెంచడంతో పాటు నౌకాదళం పట్ల గౌరవాన్ని కలిగించే ప్రయత్నం జరిగింది. నేవీ మారథాన్ విజయవంతంగా ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం నగరవాసుల మధ్య నేవీ సిబ్బందితో సన్నిహిత సంబంధాలను పెంచడంలో మరింత దోహదపడింది. నేవీ డే వేడుకల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నౌకాదళం యొక్క సేవలను, త్యాగాలను ప్రజలకు గుర్తు చేస్తాయని అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ ర్యాలీ పూర్తిగా విఫలమైంది: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** రామ్ లీలా మైదానంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి స్పందించారు. ఈ ర్యాలీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పార్లమెంట్‌లో బీజేపీని ఎదుర్కొలేక కాంగ్రెస్ ఓట్ చోరీ అనే అంశాన్ని తెరపైకి తెస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ తన వైఫల్యాన్ని దాచడానికి, ఓట్ చోరీ అనే సాకును వాడుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. దాదాపు పలు ఎన్నికల వైఫల్యాల తర్వాత కూడా రాహుల్ గాంధీ తనను తాను నాయకుడిగా ఎలా సమర్థించుకోగలుగుతారని ప్రశ్నించారు.
ఓట్ చోరీ లాంటి అంశాలు కేవలం తన నాయకత్వాన్ని ఆ పార్టీ క్యాడర్ ప్రశ్నించకుండా ఉండేందుకు మాత్రమే అని ఆరోపించారు. మొత్తంగా రామ్ లీలా మైదానంలో కాంగ్రెస్ చేసిన ర్యాలీని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీపై కూడా కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఎన్నికల కమిషన్‌లోని సభ్యులపై దాడి చేస్తూనే, రాజ్యాంగ కార్యకర్తలను బెదిరించి, వారి విధులను నిర్వర్తించకుండా నిరోధించడం ద్వారా ఆమె హిట్ లిస్ట్‌ను సిద్ధం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుగా ఆరోపించారు

# తిరుపతి అభివృద్ధికి మోదీ ఎంతో చేస్తున్నారు



**నమస్తే హైదరాబాద్ :** తిరుపతిని గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 'అటల్–మోదీ సుపరిపాలన యాత్ర'లో రేణిగుంట సమీపం మర్రిగుంట కూడలి వద్ద వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. మోదీ పదకొండేళ్ల పరిపాలనలో దేశంలో ఏడు ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను ప్రారంభిస్తే అందులో ఒకటి తిరుపతి ఐఐటీ అని గుర్తుచేశారు. తిరుపతిని అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చారని వెల్లడించారు. ప్రపంచ దేశాలలో భారత్ పేరును కీర్తి పతాకంలోకి ఎక్కించి దేశంలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్పవ్యక్తి వాజ్‌పేయి అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి విమానాశ్రయం.. జాతీయ రహదారుల అనుసంధానానికి వాజ్‌పేయి కృషి చేశారని సామంచి శ్రీనివాస్ అన్నారు. అందుకే ఆయన విగ్రహాన్ని జాతీయ రహదారిపై, విమానాశ్రయానికి దగ్గరగా ఏర్పాటు చేశామని, ఇకపై ఈ కూడలిని అటల్ బిహారీ వాజపేయి సర్కిల్‌గా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నరసింహ యాదవ్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, రుద్రకోటి సదాశివం, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శులు రమేష్ నాయుడు, దయాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్, శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, మాజీ ఎంపీ వరప్రసాద్, బీజేపీ నేత శాంతారెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు. కాగా, సభా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన స్వదేశీ, చేనేత వస్త్రాలు, అటల్ బిహారీ వాజపేయి రాజకీయ జీవితంలోని ప్రధాన ఘట్టాలకు సంబంధించిన ఫొటో గ్యాలరీని ఉత్తరాఖండ్ సీఎం తిలకించారు.

# మేయర్ పదవికి రాజీనామా చేసిన పొట్లూరి స్రవంతి

**నమస్తే హైదరాబాద్ :** నెల్లూరు నగరపాలక సంస్థలో గత కొంతకాలంగా కొనసాగుతున్న అవిశ్వాస వివాదానికి మేయర్ పొట్లూరి స్రవంతి రాజీనామాతో తెరపడింది. తనపై కొందరు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె నిన్న రాత్రి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. ఆదివారం తన రాజీనామా లేఖను కలెక్టర్ హిమాన్షు శుక్లాకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్రవంతి తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తనను పదవి నుంచి దించేందుకు కొందరు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన స్రవంతి.. కార్పొరేటర్లపై దాడులకు పాల్పడుతూ, మహిళా కార్పొరేటర్లను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు మేయర్ పదవి ఇచ్చింది సీఎం జగన్మోహన్‌రెడ్డి అని, ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొంది. తాను పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నానని, ప్రజాసేవలో కొనసాగుతానని వెల్లడించారు.



# సత్యానికి అసత్యానికి మధ్య పోరాటం

**బీజేపీ డీఎన్‌ఏలోనే ఓట్ చోరీ.. కాంగ్రెస్‌లో సత్యం, అహింస**

**ఆ రెండింటి ద్వారానే పోరాడి.. మోదీని ఓడించి.. గద్దె దించుతాం**

**కేంద్ర ఎన్నికల సంఘం బహిరంగంగా బీజేపీ కోసం పనిచేస్తోంది**

**ఓట్‌చోరీలో దొరికిపోయామని మోదీ, షాలకు అర్థమైంది**


**సభలో నా ప్రశ్నకు జవాబిస్తున్నప్పుడు షా చేతులు వణికాయి**

**సత్యం గెలవడానికి సమయం పట్టొచ్చు.. కానీ తుది గెలుపు మాదే**

**'ఓట్ చోర్–గద్దీ ఛోడ్' సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

**దశలవారీగా రాజ్యాంగాన్ని నాశనం చేసే కుట్ర: మల్లికార్జున ఖర్గే**

**దమ్ముంటే బ్యాలెట్ విధానంలో పోటీ చేసి గెలవండి: ప్రియాంక**



**నమస్తే హైదరాబాద్ :** దేశంలో సత్యానికి, అసత్యానికి మధ్య పోరాటం నడుస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. మహాత్మాగాంధీ చూపిన సత్యం, అహింస మార్గంలో పోరాడడం ద్వారానే.. నరేంద్ర మోదీ, ఆర్‌ఎస్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని చెప్పారు. బీజేపీ డీఎన్‌ఏలోనే ఓట్ చోరీ ఉందని, కాంగ్రెస్ డీఎన్‌ఏలో సత్యం, అహింస ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ఎన్నికల సంఘం బహిరంగంగానే బీజేపీ కోసం పనిచేస్తోందని మండిపడ్డారు. ఆదివారం న్యూఢిల్లీ రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'ఓట్ చోర్– గద్దీ ఛోడ్' మెగా ర్యాలీ జరిగింది. ఈ ఆందోళనలో కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, కేసీ వేణుగోపాల్, అభిషేక్ మను సింఘ్వీ, జైరాం రమేశ్, చిదంబరం సహా సీడబ్ల్యూసీ సభ్యులు, ఏఐసీసీ కీలక నేతలు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మెగా ర్యాలీకి ముందు కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో పీసీసీ అధ్యక్షులు, సీఎల్పీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ విందు చేశారు. అక్కడి నుంచి నేరుగా ర్యాలీకి చేరుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలతోపాటు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఇతర ముఖ్య నేతలు కూడా ఈ ర్యాలీకి హాజరయ్యారు. సభలో ప్రసంగించిన రాహుల్‌గాంధీ.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పేర్లు ప్రస్తావించి మరీ.. వారు బీజేపీ కోసం పనిచేస్తున్నారని ఆరోపించారు. తాము పనిచేసేది దేశం కోసమని, మోదీ కోసం కాదని సత్యాన్ని ఇకనైనా వారు గ్రహించాలని అన్నారు. బిహార్ ఎన్నికల సమయంలో ఓటర్లకు రూ.10వేల చొప్పును బీజేపీ బదిలీ చేసినా.. ఈసీ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని మండిపడ్డారు. "సత్యానికి అసత్యానికి మధ్య జరుగుతున్న పోరులో.. కేంద్ర ఎన్నికల కమిషన్ బీజేపీతో కలిసి పనిచేస్తోంది. కేంద్రం చెప్పినట్లే చేస్తోంది. మేము.. నిస్సందేహంగా సత్యం వైపు నిలబడ్డాం. నరేంద్ర మోదీ, ఆర్‌ఎస్‌ఎస్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపేస్తాం. వారు అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఓట్ చేరీకి పాల్పడుతున్నారు. కానీ.. మాకు ప్రజాస్వామ్య సిద్ధాంతాలపై నమ్మకం ఉంది.
ఈ పోరాటంలో విజయం సాధించడానికి, సత్యం గెలవడానికి సమ యం పట్టొచ్చు. కానీ.. అంతిమ విజయం సత్యానిదే. సత్యం, అహింస మార్గంలోనే మేం పనిచేస్తాం" అని రాహుల్ పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ సభ్యులపై ఎటువంటి చర్యలూ తీసుకోకుండా కేంద్రం ఓ చట్టా న్ని తీసుకొచ్చిందని.. కానీ, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాన్ని మారు స్తామన్నారు.

దొరికిపోయామనిగ్రహించారు..

'ఓట్ చోరీ' విషయంలో తాము దొరికిపోయినట్టు ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాతో సహా బీజేపీ నాయకులు గ్రహించారని రాహుల్ గాంధీ తెలిపారు. అందుకే మోదీతోపాటు ఆ పార్టీ నాయకుల్లో ఆత్మవిశ్వాసం సడలిందన్నారు. లోక్‌సభలో 'ఓట్ చోరీ'పై చర్చ సందర్భంగా తన ప్రశ్నలకు సమాధానం ఇస్తున్నప్పుడు అమిత్ షా చేతులు అందుకే వణికాయన్నారు. బీజేపీ నాయకుల ఆత్మవిశ్వాసం, ధైర్యం కేవలం అధికారం నుంచే వస్తాయని, ఓట్ చోరీతో వాళ్లు ఆ అధికారం దక్కించుకున్నారని మండిపడ్డారు. "మోదీ, షా... మీరు ఎన్ని ప్రసంగాలు చేసినా, అంతిమంగా సత్యానిదే విజయం... మేం మిమ్మల్ని సత్యం, అహింసతో ఓడిస్తాం," అని రాహుల్ హెచ్చరించారు. కాగా.. దశలవారీగా రాజ్యాంగాన్ని నాశనం చేసేందుకు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర పన్నుతున్నాయని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు.

దశలవారీగా రాజ్యాంగాన్ని నాశనం చేస్తారు

"బీజేపీది ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంత కర్త గోల్వాల్కర్, మోహన్ భాగవత్, మనుస్మృతి భావజాలం. ఆ ఆలోచనా విధానం దేశాన్ని కాపాడదు. నాశనం చేస్తుంది. మోదీ, బీజేపీ అదే మార్గాన్ని అనుసరిస్తున్నారు. దశలవారీగా రాజ్యాంగాన్ని నాశనం చేస్తారు. హిందూ మతం, హిందుత్వం పేరుతో పేదలను బానిసలుగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నారు" అని మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చే సమయానికి నరేంద్ర మోదీ, అమిత్ షా పుట్టారా అని నిలదీశారు. "బీజేపీ వాళ్లు ద్రోహులు, నాటకాలు ఆడేవారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రధాని మోదీ పార్లమెంటుకు రారు. మేము అడిగే ఏ ప్రశ్నకూ సమాధానం చెప్పరు. వందే మాతరంపై దేశ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు" అని నిప్పులు చెరిగారు. ఓటు హక్కును, రాజ్యాంగాన్ని కాపాడాలంటే.. 'ఓట్ చోరీకి' పాల్పడుతున్న బీజేపీని అధికారం నుంచి తొలగించాలని పిలుపునిచ్చారు.
దేశాన్ని కాపాడగలిగేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని.. అందుకే కాంగ్రెస్ సిద్ధాంతాన్ని ఐక్యంగా బలోపేతం చేయడం ప్రతి భారతీయుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. "140 కోట్ల మంది ప్రజలను కాపాడటం ఎంతో ముఖ్యం. దేశంలో ధనవంతులు, పేదల మధ్య పోరా టం జరుగుతోంది. బీజేపీకి పేదల గోడు ఎప్పుడూ పట్టదు. కార్పొరేట్ శక్తులవైపే నిలుస్తుంది. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ వంటి దేశద్రోహులు, ఓట్లను చోరీ చేసేవాళ్లకు వ్యతిరేకంగా మేం పోరాడుతున్నాం. ఈ పోరాటానికి మీరు మరింత బలోపేతం చేకూర్చాలి. గ్రామగ్రామానికీ వెళ్లి ఈ విషయాలు తెలియజేయాలి." అని ఖర్గే కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇక.. ఎన్నికల కమిషన్ సరిగా పనిచేయట్లేదనే విష యం దేశంలోని ప్రతిఒక్కరికీ తెలుసని ప్రియాంక గాంధీ అన్నారు. "ఎన్నికలకు ముందు ఒక్కొక్కరి ఖాతాలో రూ.10 వేలు వేయడం ఓట్ చోరీ కాదా?" అని ఆమె ప్రశ్నించారు. బిహార్‌లో ఓట్ చోరీతోనే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. దమ్ముంటే.. బ్యాలెట్ విధానంలో పోటీ చేసి ఎన్నిక ల్లో గెలవాలని బీజేపీకి ఆమె సవాల్ విసిరారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా దేశ ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని ప్రియాంక పిలుపునిచ్చారు.

అదే వారి సిద్ధాంతం..

"ప్రపంచం సత్యం వైపు చూడదు. అధికారం వైపు మాత్రమే చూస్తుంది. అధికారం ఉ న్నవాడినే గౌరవిస్తుంది" అని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలను రాహుల్ గుర్తు చేశారు. ఇదే మోహన్ భాగవత్ ఆలోచన, ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతమని విమర్శించారు. ప్రపంచంలోని ప్రతి మతం సత్యమే ప్రధానమని చెబుతుందని, కానీ.. సత్యానికి అర్థమేలేదని, అధికారమే కీలకమని మోహన్ భగవత్ అంటున్నారని మండిపడ్డారు. "ఈ దేశం 'సత్యం, శివం, సుందరం'.. 'సత్యమేవ జయతే' అనే తత్వాలపై ఆధారపడి నడుస్తుంది. చివరికి కాంగ్రెస్ సత్యం, అహింసతోనే మోదీని, బీజేపీని ఓడించి గద్దె దించుతుంది. దీనికోసం కాంగ్రెస్ శాంతియుత, ప్రజాస్వామిక పంథాలోనే పోరాటం సాగిస్తుంది. సత్యాన్ని ఆచరిస్తూ, సత్యాన్ని అంటిపెట్టుకుని, సత్యాన్ని ఆయుధంగా చేసుకుంటే నరేంద్ర మోదీ, అమిత్ షా, ఆర్‌ఎస్‌ఎస్ ను ఈ దేశం నుంచే తరిమెయ్యొచ్చు."' అని రాహుల్ గాంధీ అన్నారు. ఓట్ చోరీపై ఆధారాలతో సహా తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ, ఎన్నికల సంఘం సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. హరియాణా ఓటర్ల జాబితాలో ఒక బ్రెజిలియన్ మహిళ ఫొటో 22సార్లు ఎలా కనిపించిందో, అదే రాష్ట్రంలోని ఒకే పోలింగ్ బూత్‌లో ఒక మహిళ ఫొటో 200సార్లు ఎలా ఉందో, యూపీకి చెందిన బీజేపీ కార్యకర్తలు హరియాణా ఎన్నికల్లో ఎలా ఓటేశారో? తాళం వేసిన ఒకే ఇంట్లో 600, 700 మంది ఓట్లరు ఎలా ఉన్నారో? ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిహార్ మంత్రి నితిన్ నబీన్!



**నమస్తే హైదరాబాద్ :** బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిహార్ మంత్రి నితిన్ నబీన్(45)ని ప్రకటించారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆయన్ను నియమించినట్లు బీజేపీ జాతీయ జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నితిన్ నబీన్ బిహార్ ప్రభుత్వంలో ప్రజాపనులశాఖ మంత్రిగా ఉన్నారు. రానున్న కాలంలో ఈయన ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్థానాన్ని భర్తీ చేస్తారని బీజేపీ నేతలు తెలిపారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నబీన్‌ఇప్పటికే బిహార్ రాష్ట్ర ప్రభుత్వంలో రెండుసార్లు మంత్రిగా వ్యవహరించారు. ప్రస్తుతం పట్నాలోని బంకిపూర్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన యువ నేతల్లో ఈయన ఒకరు. కాగా ఈయన నియామకం పలువురిని ఆశ్చర్యపరిచింది. అయితే పరిపాలన అనుభవం, పార్టీకి అంకిత భావంతో చేసి న సేవలు ఆయనకు ఈ పదవిని తెచ్చి పెట్టాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. బీజేవైఎం నేతగా సుదీర్ఘ అనుభవం, బూత్ స్థాయిలో పనిచేసి న అనుభవం, కార్యకర్తలను నడిపించే నైపుణ్యం ఆయనకు కలిసి వచ్చా యి. 2023లో జరిగిన ఛత్తీసగఢ్ అసెంబ్లీ ఎన్నికలు ఆయన నాయకత్వ పటిమను మరింత వెలుగులోకి తెచ్చాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయమని పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయగా.. అందుకు భిన్నంగా ఘనవిజయం సాధించింది. అప్పుడు ఛత్తీసగఢ్ బీజేపీ ఇన్‌చార్జిగా ఉన్న నితిన్ నబీన్ తన వ్యూహరచనతో పార్టీని ప్రజలకు చేరువ చేయడంతోపాటు నేతలను ఏకతాటిపై నడిపించి పార్టీకి ఘన విజయాన్ని సాధించి పెట్టారు. దీంతో ఎన్నికల వ్యూహకర్తగా పార్టీలో ఆయన పేరు గడించారు. ప్రధాని మోదీ ఆయన్ను అభినందిస్తూ.. నబీన్ అంకిత భావం, సమర్థత రానున్న కాలంలో బీజేపీని మరింత బలోపేతం చేస్తుందని ఆకాంక్షించారు. బీజేపీ యూపీ అధ్యక్షుడిగా పంకజ్ చౌధరి బీజేపీ ఉత్తర్‌ప్రదేశ్ యూనిట్ నూతన అధ్యక్షుడిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి ఎన్నికయ్యారు. ఈమేరకు లఖ్‌నవూలో ఆదివారం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రులు కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రజేష్ పాఠక్ సమక్షంలో పంకజ్ చౌధరి ఎన్నికైనట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. అధ్యక్ష పదవికి పంకజ్ ఒక్కరే నామినేషన్ వేశారు. కాగా బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన నితిన్ నబీన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. కాగా, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ యూపీ సంస్థాగత ఎన్నికల ఇన్‌చార్జిగా వ్యవహరించారు. ఆదివారం లఖ్‌నవూలో జరిగిన సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో ఆయన పాల్గొన్నారు.

# ఉచిత గ్యాస్ డబ్బులు అకౌంట్లోకి పడటం లేదా?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీపం–2 పథకం పేరుతో ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా 2024 ఏడాది దీపావళి పండుగ సందర్భంగా ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభించారు. అర్హులైన కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏటా మూడు సిలిండర్లు అందిస్తున్నారు. అయితే లబ్ధిదారులే తొలుత గ్యాస్ బుక్ చేసుకుని డెలివరీ సమయంలో డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. సిలిండర్ డెలివరీ అయిన ఒకటి నుంచి రెండు రోజుల్లోగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ డబ్బులు జమ చేస్తూ వస్తోంది.దీపం -2 పథకం కింద 2024 డిసెంబర్ నెలలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ ప్రారంభించారు. 2025 మార్చి 31వ తేదీ వరకూ ఉచిత గ్యాస్ సిలిండర్ తీసుకోవడానికి అవకాశం కల్పించారు. 2025 ఏప్రిల్ నుంచి 2025 జులై 31 వరకూ రెండో ఉచిత సిలిండర్ అందించారు. ఇక మూడో ఉ చిత గ్యాస్ సిలిండర్‌ను 2025 ఆగస్టు నుంచి నవంబరు వరకు పంపిణీ చేస్తున్నారు. అయితే గ్యాస్ డబ్బులు అకౌంట్లలో జమయ్యే విషయంలో, గ్యాస్ సిలిండర్ డెలివరీ విషయంలో.. మొదటి, రెండో విడతతో పోలీస్తే మూడో విడత దారుణంగా ఉందనే విమర్శలు వస్తున్నాయి.సిలిండర్ తీసుకున్నప్పటికీ గ్యాస్ డబ్బులు అకౌంట్లలో పడటం లేదని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారుగా లక్షా 26 వేల మంది లబ్ధిదారులకు డబ్బులు పడాల్సి ఉందని లెక్కలు చెప్తున్నాయి. సుమారుగా 18 కోట్ల 80 లక్షల రూపాయలు గ్యాస్ డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ కావాల్సి ఉందని సమాచారం.

# ఆస్ట్రేలియాలోని సిడ్నీ బోండిబీచ్‌లో 'హనూకా' వేడుకలపై ఇద్దరు సాయుధుల కాల్పులు

***29 మందికి గాయాలు.. ఒక ఉగ్రవాదిపైకి లంఘించి తుపాకీ లాక్కున్న పౌరుడు***

***పోలీసుల కాల్పులు.. ఇద్దరు ఉగ్రవాదుల్లో ఒకరి మృతి, మరొకరి అరెస్ట్***

***అతడు సిడ్నీ వాసి నవీద్.. ఉగ్రవాదిని ఒడిసిపట్టిన వ్యక్తి పండ్ల వ్యాపారి అహ్మద్?***

***ఆస్ట్రేలియా విధానాలతోనే యూదు ద్వేషానికి ఆజ్యం: నెతన్యాహూ.. మోదీ దిగ్భ్రాంతి***



**నమస్తే హైదరాబాద్ :** అది ఆస్ట్రేలియా సిడ్నీ నగరంలోని ప్రఖ్యాత బోండి బీచ్.. ఓ పక్కన యూదుల మత కార్యక్రమం 'హనూకా' వేడుకలు జరుగుతున్నాయి.. వందలాది మంది గుమిగూడి ఉన్నారు.. ఉన్నట్టుండి నలుపు రంగు దుస్తుల్లో ఉన్న ఇద్దరు సాయుధులు అక్కడికి దూసుకొచ్చారు. కార్యక్రమం జరుగుతున్న ప్రాంతానికి సమీపంలోని పాదచారుల వంతెనపైకి ఎక్కి జనం వైపు కాల్పులు మొదలుపెట్టారు. యూదు ల్లో ఒక్కసారిగా హాహాకారాలు చెలరేగాయి. ఎటువైపువారు అటు చెల్లాచెదురయ్యారు. పదుల సంఖ్యలో రక్తపు మడుగులో పడిపోయారు. మరికొందరు ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీశారు. ఉగ్రవాదులు వారిని వెంటాడుతూ కాల్పులు జరిపారు. సుమారు ఏడు నిమిషాలపాటు మారణహోమం జరిగింది. ఈ క్రమంలో ఒక యువకుడు ధైర్యంగా ఓ ఉగ్రవాదితో కలబడి తుపాకీ లాక్కున్నారు. కాసేపట్లోనే పోలీసులు అక్కడికి చేరుకుని కాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 12 మంది యూదులు మరణించగా, మరో 29 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసు కాల్పుల్లో ఒక ఉగ్రవాది మరణించాడు. మరొకరిని ప్రాణాలతో పట్టుకున్నారు. ఆదివారం సాయంత్రం 6.30 గంటల సమయంలో జరిగిన ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. బోండి బీచ్ ఘటన నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ వెంటనే జాతీయ భద్రతా సమావేశాన్ని నిర్వహించి, పరిస్థితిని సమీక్షించారు. ఉగ్రవాద దాడి చాలా దారుణమని.. దీనిపై లోతుగా దర్యాప్తు జరిపి, చర్యలు చేపట్టాల్సిందిగా పోలీసులు, అధికారులను ఆదేశించారు. కాగా, ప్రధాని ఆల్బనీస్ బోండి బీచ్ ఘటన యూదులపై జరిగిన దాడి అనే ప్రస్తావన తీసుకురాకపోవడంపై ఆస్ట్రేలియా యూదు అసోసియేషన్ తీవ్రంగా మండిపడింది. ఇది ఆయన సిగ్గుపడాల్సిన విషయమని వ్యాఖ్యానించింది. ఆస్ట్రేలియాలో యూదు ద్వేషంపై చాలా సార్లు ప్రభుత్వానికి హెచ్చరికలు వచ్చాయని, అయినా యూదులను రక్షించేందుకు తగిన చర్యలు చేపట్టలేదని పేర్కొంది. మరోవైపు ఆస్ట్రేలియాలోని ముస్లిం సంస్థలు ఈ ఉగ్రవాద దాడిని ఖండించాయి. ఇది చాలా దారుణమైన ఘటన అని.. ఆస్ట్రేలియాలోని ముస్లిం సమాజం సహా అందరిపై దాడి జరిగినట్లేనని ఆస్ట్రేలియా నేషనల్ ఇమామ్స్ కౌన్సిల్ ప్రకటించింది. బాధిత కుటుంబాలు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు పేర్కొంది.

ఒక ఉగ్రవాది.. పాకిస్థానీ అని ప్రచారం!

హనుక్కా వేడుకపై జరిగినది ఉగ్రదాడేనని న్యూసౌత్‌వేల్స్ పోలీస్ కమిషనర్ మాల్ లన్యన్ ప్రకటించారు. దాడి ఘటన అనంతరం తనిఖీల్లో ఉగ్రవాదులకు చెం దిన కారులో ఒక బాంబు, పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. పోలీసుల కాల్పుల్లో ఒక ఉగ్రవాది మరణించగా, తీవ్రంగా గాయపడిన మరో ఉగ్రవాది పరిస్థితి విషమంగా ఉందన్నారు. ఉగ్రవాదుల్లో ఒకరి ని సిడ్నీలోని బోనీరిగ్ ప్రాం తంలో ఉండే 24ఏళ్ల నవీద్ అక్రమ్‌గా గుర్తించినట్టు ఒక సీనియర్ అధికారి తెలిపారు. కాగా అతను పాకిస్థాన్‌లోని లాహోర్‌కు చెందినవాడని, సిడ్నీలోని అల్ మురాద్ ఇన్‌స్టిట్యూట్‌లో చదువుతున్నాడని అతడి పేరిట ఉన్న డ్రైవింగ్ లైసెన్సు, ఇతర ఆధారాలు సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్నాయి. అధికారికంగా ధ్రువీకరణ కాలేదు. ఈ ఏడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లో హమాస్ దాడిలో తృటిలో తప్పించుకున్న ఓ వ్యక్తి.. 2 వారాల క్రితమే ఆస్ట్రేలియా వచ్చి ఇప్పుడు బోండి బీచ్ ఉగ్రదాడిలో తీవ్రంగా గాయపడ్డారు.

దాడిని ఖండించిన ఇజ్రాయెల్

సిడ్నీలో హనుక్కా వేడుకపై దాడిని యూదు దేశమైన ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఆస్ట్రేలియా ప్రభుత్వ విధానాలు దీనికి కారణమని ఆరోపించింది. యూదులపై ద్వేషభావం ఆస్ట్రేలియా సమాజాన్ని కలుషితం చేస్తోందని.. ఆస్ట్రేలియాప్రభుత్వ విధానాలు ఆ అగ్నికి ఆజ్యం పోస్తున్నాయని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ మండిపడ్డారు. 3నెలల కింద పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నట్టుగా ఆస్ట్రేలియా ప్రకటించిన సమయంలోనే ఆ దేశ ప్రధాని ఆల్బనీసకు లేఖ రాసినట్టు గుర్తు చేశారు. నేతలు సరిగా స్పందించకున్నా, మౌనంగా ఉన్నా యూదులపై ద్వేషం ఒక క్యాన్సర్‌లా విస్తరిస్తుందన్నారు. ఆస్ట్రేలియాలోని యూదులపై ఉగ్రవాదులు అత్యంత నీచంగా, క్రూ రంగా దాడికి పాల్పడ్డారని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐసాక్ హెర్జోగ్ అన్నారు.

చీకటిపై వెలుగు సాధించిన విజయమే'హనూకా'

భారతీయులకు దీపావళి పండుగ తరహాలో యూదులు 'హనూకా' వేడుకను జరుపుకొంటారు. యూదులు క్రీస్తుపూర్వం 141 సంవత్సరంలో తాము ఎంతో పవిత్రంగా భావించే జేరుసలేం ఆలయాన్ని సెల్యూసిడ్ సామ్రాజ్యం నుంచి తిరిగి దక్కించుకున్నారు. అన్ని రోజులుగా చీకటిలో వదిలేసిన పవిత్ర ఆలయంలో దీపం వెలిగించారు. కానీ ఒక్క రోజుకు సరిపడా మాత్రమే నూనె ఉండటంతో ఆందోళన చెందారు. అయితే వారికి తిరుగుబాటు దళాల నుంచి సాయం అందేదాకా 8 రోజుల పాటు ఆ దీపం వెలుగుతూనే ఉంది. అది దైవ మహిమ అని.. చీకటిపై వెలుగు సాధించిన విజయమని తలచి ఏటా చలికాలంలో 8 రోజుల పాటు 'హనూకా' పండుగగా జరుపుకొంటారు. ఈ పండుగలో భాగంగా ఆదివారం తొలి రోజున బోండి బీచ్‌లో క్యాండిల్స్ వెలిగించేందుకు సిద్ధమైన యూదులపై ఉగ్రవాదులు దాడి చేశారు.

ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదు: ప్రధాని మోదీ

ఆస్ట్రేలియాలో ఉగ్రదాడిపై ప్రధాని మోదీ దిగ్భ్రాం తి వ్యక్తం చేశారు. ఉగ్రదాడి దారుణమని, బాధితులకు భారత ప్రజల తరఫున ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నానని 'ఎక్స్'లో తెలిపారు. ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం సహించే ప్రసక్తేలేదన్నారు. ఉ గ్రవాదంపై పోరాటానికి భారత్ అన్ని రకాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు.

మెరుపులా వచ్చి.. తుపాకీ లాక్కుని..

బోండి బీచ్ ఘటనలో అహ్మద్ అల్ అహ్మద్ అనే వ్యక్తి చూపిన తెగువ ప్రశంసలు పొందుతోంది. కార్లు పార్క్ చేసిన ప్రాంతంలో నిలబడిన అహ్మద్.. ఒక ఉగ్రవాది కాల్పులు జరుపుతూ అటువైపు రావడంతో ఓ కారు వెనక నక్కారు. అత ను తిరిగిన వెంటనే మెరుపులా దూసుకెళ్లి వెనుక నుంచి గట్టిగా పట్టుకున్నారు. ఉగ్రవాది నుంచి తుపాకీని లాక్కుని అతడిపై కాల్పులు జరిపేందుకు ప్రయత్నించారు. అంతలోనే మరో వ్యక్తి అహ్మద్‌కు సాయంగా వచ్చారు. కానీ దూరంగా ఉన్న మరో ఉగ్రవాది కాల్పులు జరపడంతో అహ్మద్, మరో వ్యక్తి పక్కనున్న చెట్టు వెనుక దాక్కున్నారు. అహ్మద్ తుపాకీ లాక్కుని ఉండకపోతే మరెందరో కాల్పులకు బలయ్యేవారు. ఉగ్రవాదుల దుశ్చర్యను ఓ వ్యక్తి వీడియో తీస్తుండగా.. సాహసం అందులో రికార్డయింది. 43ఏళ్ల అహ్మద్ బీచ్ ప్రాంతంలోనే పండ్ల వ్యాపారం చేస్తుంటారని మీడియాలో వార్తలు వచ్చాయి.


# నేడు శాంతివనానికి బాబు



**నమస్తే హైదరాబాద్ :**ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ మండలంలో ఉన్న కన్హా శాంతి వనాన్ని సందర్శించనున్నారు. సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుంచి బయల్దేరి 11 గంటలకు శాంతివనం చేరుకుంటారు. ఆశ్రమం అధ్యక్షుడు కమలేశ్ డి.పటేల్ దాజీతో సమావేశమవుతారు. రెండు గంటలు అక్కడే ఉండి.. వెల్‌నెస్, మెడిటేషన్ సెంటర్, యోగా కేంద్రాలను తిలకిస్తారు. ట్రీ కన్జర్వేషన్ సెంటర్, రెయిన్ ఫారెస్ట్ కేంద్రం, మెడిటేషన్ సెంటర్, బయోచార్ కేంద్రం, పుల్లెల గోపీచంద్ స్టేడియంతో పాటు హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూలును సందర్శిస్తారు. అనంతరం శాంతివనం వ్యవస్థాపకుడు దాజీ నివాసానికి వెళ్తారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 1,400 ఎకరాల్లో కన్హా శాంతి వనాన్ని శ్రీరామచంద్ర మిషన్ అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్ ఇక్కడ ఉంది. అంతేగాక.. 8 లక్షలకు పైగా వివిధ జాతుల వృక్షాలతో బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ ఆశ్రమం పర్యాటకులను పెద్దసంఖ్యలో ఆకర్షిస్తోంది. యువతను గ్లోబల్ లీడర్లుగా తయారు చేసేందుకు ఈ ఆశ్రమం అధ్యక్షుడు దాజీ నేతృత్వంలో 'హార్ట్ ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లీడర్‌షిప'ను ఇక్కడ నిర్వహిస్తున్నారరు. 'కౌశలం' పేరిట శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నారు. కన్హా శాంతివనంలోని సుస్థిర వ్యవసాయ క్షేత్రాన్ని కూడా చంద్రబాబు సందర్శించనున్నారు. అనంతరం ఆయన అమరావతికి చేరుకుంటారు. సాయంత్రం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమానికి హాజరవుతారు.

# గుడివాడలో అగ్ని ప్రమాదం, దగ్ధమైన షాపింగ్ కాంప్లెక్స్

**నమస్తే హైదరాబాద్ :**కృష్ణా జిల్లా గుడివాడలో ఈ రోజు తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పట్టణంలోని నెహ్రూ చౌక్ సెంటర్‌లో ఉన్న ఒక షాపింగ్ కాంప్లెక్స్‌లో మంటలు చెలరేగి పలు దుకాణాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లినప్పటికీ, తెల్లవారుజామున జరగడంతో ప్రాణ నష్టం తప్పింది.వివరాల్లోకి వెళ్తే.. నెహ్రూ చౌక్‌లోని షాపింగ్ కాంప్లెక్స్‌లో ఉన్న ఒక సెల్‌ఫోన్ దుకాణంలో మొదట మంటలు చెలరేగాయి. చూస్తుండగానే అవి పక్కనే ఉన్న ఇతర దుకాణాలకు వేగంగా వ్యాపించాయి. దట్టమైన పొగ, అగ్నికీలలు ఎగసిపడటంతో సమీప ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. ప్రమాదం గురించి తెలుసుకున్న దుకాణాల యజమానులు కాంప్లెక్స్ వద్దకు చేరుకుని, తమ దుకాణాలు కాలిపోవడాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నప్పటికీ, కచ్చితమైన కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.



# మేఘాలలో..తేలిపోదాం! ఇప్పటి వరకూ 11 విమానాలు

**నమస్తే హైదరాబాద్ :**ఎగిరిపోతే ఎంత బాగుంటుందో.. అనుకునే ప్రయాణికులకు చుక్కలు చూపించారు.. అమ్మో విమాన ప్రయాణం ఇంత కష్టమా అనుకునేలా చేశారు.. ఇండిగో సంక్షోభం కారణంగా ఈ నెల 4,5 తేదీల్లో విమానం ఎప్పుడొస్తుందోనని ప్రయాణికులు ఆకాశం వైపు ఎదురుచూపులు చూశారు.. ఒక విమానం కోసం 160 మంది ప్రయాణికులు 9 గంటల పాటు విమానాశ్రయంలోనే ఎదురుచూశారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ప్రస్తుతం విమాన ప్రయాణం కుదుటపడినా.. ప్రయాణికులు మాత్రం కుదురుకోలేదు.. మరో వైపు ఇండిగో సంస్థ విమానాలు తగ్గించి 4 ఎయిర్‌బస్‌లు అందుబాటులోకి తేనుంది. ఇంకెందుకు ఆలస్యం మేఘాలలో తేలిపోదాం రండి మరి.. ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభవం దారిన పడినట్టు చెబుతున్నారే కానీ రాజ మండ్రి ఎయిర్‌పోర్టు నుంచి రెగ్యులర్‌గా తిరిగే ఏడు విమానాలను నిలిపివేసి వాటి స్థానంలో కొత్తగా నాలుగు ఎయిర్ బస్సులను నడపను న్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకూ కొత్త షెడ్యూల్ ప్రకటించారు. జనవరి 1 నుంచి షెడ్యూల్ మారుతుందా.. విమానాల సంఖ్య పెరుగుతుందా.. పండగ సమయంలో ప్రయాణికుల ఇబ్బంది లేకుండా చూస్తారా లేదా అనే ప్రశ్నలకు ఇంకా సరైన సమాధానం లభ్యమయ్యే పరిస్థితి లేదు. ఈ నెల 4వ తేదీ నుంచి ఇండిగో విమాన సర్వీసుల సంక్షోభంతో రాజమహేంద్రవరం నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు పడిన సంగతి తెలిసిందే. దీంతో ప్రయా ణికుల సంఖ్య కూడా కొన్ని రోజుల పాటు తగ్గి ంది. ప్రస్తుతం ప్రయాణికుల సంఖ్య సాధారణ స్థితికి చేరినట్టు అధికారులు చెబుతున్నారు.

750 మంది రాకపోకలు..రాజమండ్రి ఎయిర్‌పోర్టు నుంచి ప్రతీ రోజూ 11 విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇక్కడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబయి,న్యూఢిల్లీకి రాకపోకలు సాగిస్తున్నా యి.తిరుపతికి రోజు విడిచి రోజు ఒక విమానం వెళ్లొస్తుంది. ప్రతీ రోజూ రాజమండ్రి నుంచి సు మారు 750 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు.అయితే 4వ తేదీన సంక్షోభం కారణంగా ప్రయాణికుల సంఖ్య సగానికి పడి పోయింది.ఇటీవల మళ్లీ సంఖ్య పెరిగినట్టు అధి కారులు చెబుతున్నారు.ప్రస్తుతం ఇండిగో విమా నాలు 9 మాత్రం నడుస్తున్నాయి.



ఆ రెండు రోజులు చుక్కలే..ఈ నెల మొదటి వారంలో ఇండిగో సంస్థ ప్రయాణికులకు ఏ విధమైన సమాచారం ఇవ్వ కుండా కొన్ని విమానాలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. కొన్నింటిని గంటల కొద్దీ ఆలస్యంగా నడిపింది.దీంతో వేలాది మంది విమాన ప్రయా ణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. 4వ తేదీ రాత్రి రాజమండ్రి నుం చి ముంబయి వెళ్లాల్సిన 160 మంది ప్రయాణికులు రాత్రంతా విమానాశ్రయంలోనే జాగరణ చేశారు. రాత్రి 8.30 గంటలకు రావాల్సిన ముంబయి విమానం 5వ తేదీ తెల్ల వారుజామున 4.30 గంటలకు వచ్చి..ఐదు గంటలకు వెళ్లింది.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 5వ తేదీ రాత్రి కూడా బెంగళూరు నుంచి ఉద యం రావా ల్సిన విమానం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత రావడం గమనార్హం. సుమారు 70 మంది ప్రయాణికులు ఎయిర్ పోర్టులోనే ఉం డాల్సి వచ్చింది.చెన్నై విమానం రావాల్సిన రోజు రాకుండా మర్నాడు రావడం గమనార్హం.పుష్కరాలకు సన్నద్ధం కావాలి..

ఇపుడిప్పుడే విమానాశ్రయం అ?భివృద్ధి చెందు తోంది. విమానాశ్రయ విస్తరణ సాగుతోంది. కార్గో సౌకర్యాలు పెంచుతున్నారు. ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. రన్‌వే పెరిగింది. ఇండిగో సంక్షోభవం కారణంగా ప్రయాణికుల్లో అపన మ్మకం ఏర్పడింది. అది చక్కదిద్దాల్సి ఉంది. వచ్చే పుష్కరాల నాటికి విమానాల సంఖ్యను పెంచాల్సి ఉంది. దేశంలో ఇతర రాష్ట్రాలు, దేశాలకు విమాన సర్వీసులు నడపాలి. రేపటి నుంచి 4 ఎయిర్‌బస్‌లు..ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకూ ఇండిగో సంస్థ ఓ ప్రత్యేక షెడ్యూల్ ప్రకటించింది. దీని ప్రకారం ఇటీవల వరకూ నడుస్తున్న 10 ఇండిగో సర్వీసుల్లో 7 చిన్న సర్వీసులను తగ్గించి రద్దయిన వాటి స్థానంలో 180 సీటింగ్‌తో ఉన్న 4 ఎయిర్ బస్సులను తిప్పను న్నారు.అంటే ఇండిగో సర్వీసులు ఏడు మా త్రమే నడుస్తాయి. చిన్న విమానాల్లో 70 మంది మాత్రమే ప్రయాణించవచ్చు. ఎయిర్‌బస్సుల్లో 180 మంది వరకూ ప్రయాణించే అవకాశం ఉంటుంది.ఈ నాలుగు ఎయిర్ బస్‌లు ముం బయికి వారానికి మూడు రోజులు అంటే ప్రతీ మంగళ,గురు, శనివారాలు మాత్రం నడుస్తుంది. న్యూఢిల్లీకి ఒకటి, హైదరాబాద్‌కు రెండు ఎయిర్ బస్‌లు నడపనున్నారు. ఎయిర్ బస్‌లు నాలు గు, చిన్నవి మూడు మొత్తం ఏడు సర్వీసులు ఈ నెలాఖరు వరకూ నడవనున్నాయి. తిరుపతికి అలయెన్స్ కంపెనీ విమానం వారా నికి మూడు రోజుల పాటు నడుస్తున్న సంగతి తెలిసిందే. తర్వాత మళ్లీ కొత్త షెడ్యూల్ ప్రకటిస్తారు. సంక్రాంతి సమయానికి అన్ని చక్కబడతాయనే అధికారులు చెబుతున్నారు. విమాన షెడ్యూల్ ఇలా..ఇండిగో ఎయిర్‌లైన్స్ ఈ నెల 16 నుంచి 31 వ తేదీ వరకూ ఒక ప్రత్యేక షెడ్యూల్ ప్రకటించింది. హైదరాబాద్ టూ రాజమండ్రి ,రాజమండ్రి టూ హైదరాబాద్‌కు ప్రతి రోజూ అటూ ఇటూ మూడు సర్వీసులు ఉ న్నాయి. ఎ320 రకం 6ఈ364 నెంబర్‌తో ఢిల్లీలో ఉదయం 7.20 గంటలకు బయలు దేరి 9.45 గంటలకు రాజమండ్రి చేరుకుం టుంది. 6ఈ363 నెంబర్‌తో ఉదయం 10.15 గంట లకు రాజమండ్రి నుంచి బయలుదేరి 12.35 గంటలకు న్యూఢిల్లీ విమానాశ్రయా నికి చేరుకుంటుంది. ఏటీఆర్ 6ఈ7172 నెం బర్ విమానం మద్రాసు ఎయిర్‌పోర్టులో ఉదయం 10 గంటలకు బయలుదేరి 11.30 గంటలకు రాజమండ్రి విమానాశ్ర యానికి చేరుకుంటుంది.6ఈ7734 నెంబర్‌తో రాజ మండ్రిలో 12.15 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 13.35కి మద్రాసు ఎయిర్ పోర్టు కు చేరుతుంది.6320 రకం విమానం 6ఈ 582 నెంబర్‌తో ముంబయిలో సాయంత్రం 4.15 గంటలకు బయలుదేరి 5.55 గంటలకు రాజమండ్రి చేరుకుంటుంది.తిరిగి అది 6ఈ 583 నెంబర్‌తో సాయంత్రం 6.25 గం టల కు రాజమండ్రి నుంచి బయలుదేరి రాత్రి 8.15 గంటలకు ముంబయి చేరుకుంటుంది. బెంగళూరుకు రోజూ అటూ ఇటూ ఒక విమాన సర్వీసు ఉంది. వెళ్లడానికి రెండు గంటల సమయం పడుతోంది.

# కొడాలి నాని, వల్లభనేని వంశీపై బుద్దా వెంకన్న ఘాటు వ్యాఖ్యలు




**నమస్తే హైదరాబాద్** వైసీపీ నేతలు కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్‌పై టీడీపీ నేత బుద్ధా వెంకన్న తీవ్ర విమర్శలు చేశారు. కొడాలి నాని, వల్లభనేని వంశీ ఫిట్ నెస్, తిండి విషయాలను ప్రస్తావిస్తూ సెటైర్లు గుప్పించారు. ఆరు నెలల తర్వాత ప్రజా ఉద్యమాల్లోకి వస్తానంటూ కొడాలి నాని ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుద్ధా వెంకన్న తనదైన శైలిలో చురకలు వేశారు. ఒకరికి గుండె సరిగా పనిచేయదని, ఇంకొకరికి ఊపిరితిత్తులు, వెన్నుపూస సరిగా లేవంటూ కొడాలి నాని , వల్లభనేని వంశీని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేసారు. కొడాలి నాని, వంశీ వంటి నేతలు ఇలా బలహీనంగా ఉంటే.. వారి లీడర్ ఎంత బలహీనంగా ఉన్నాడో తెలుస్తోం దన్నారు.


# సినిమా



## ‘అదే ఎక్కువైంది’..

ఇటీవల కాలంలో పలు సినిమా ఈవెంట్లు, ఫంక్షన్లకు బాగానే హాజరవుతున్నారు బండ్ల గణేష్. అయితే కొన్నిసార్లు ఈయన ఇతర హీరోలను టార్గెట్ చేస్తూ పరోక్షంగా మాట్లాడిన తీరు వివాదాలకు కారణమవుతోంది. ఇక బండ్లన్న సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు కూడా హాట్ టాపిక్ అవుతుంటాయి. అసలు విషయంలోకి వెళితే.. స్టార్ యాంకర్ సుమ రోషన్ కనకాల హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా మోగ్లీ. కలర్ ఫోటో దర్శకుడు సందీప్ రాజ్ తెరకెక్కించిన ఈ సినిమాలో సాక్షి అనే అమ్మాయి హీరోయిన్ గా నటించింది. శనివారం (డిసెంబర్ 13)న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చింది. మొదటి రోజు రూ.1.20 కోట్ల కలెక్షన్లు వచ్చినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ క్రమంలో అల్లు అర్జున్ లాంటి పలువురు సినీ ప్రముఖులు మోగ్లీ సినిమాకు బెస్ట్ విషెస్ అందిస్తున్నారు. సినిమా సూపర్ హిట్ అవ్వాలని ఆకాంక్షించారు. తాజాగా బండ్ల గణేష్ సైతం మోగ్లీ సినిమా పై స్పందించాడు. ట్విట్టర్ వేదికగా తన అభిప్రాయాన్ని తెలియజేశాడు.“వైల్డ్ బ్లాక్‌బస్టర్” ట్యాగ్ చూశాక అనుకున్నా%ౌ% పోస్టర్ మాటలే, సినిమా వేరేలా ఉ ంటుందేమో అని.. కానీ సినిమా చూసాక అర్థమైంది ,పోస్టర్ ఇంకా సాఫ్ట్ గా ఉ ందని! ప్రత్యేకంగా చెప్పాలి మా సుమ రాజీవ్ కొడుకు అని స్టార్టింగ్ లో అనుకున్నా%ౌ% కానీ స్క్రీన్ మీద చూసాక అర్థమైంది రోషన్ కనకాల అనే నటుడు పుట్టాడు . ఇది అతని రెండో సినిమా. డైరెక్టర్ సందీప్ రాజ్ రైటింగ్, మాటల్లో సింప్లిసిటీ, సీన్స్ లో క్లారిటీ! ఇక బండి సరోజ్ కుమార్ విలనిజం, విలన్ కదా అని ఎక్కువ చేయలేదు. అదే ఎక్కువ అయ్యింది. సాక్షి అమాయకత్వం సినిమాకి చక్కని బ్యాలెన్స్! కాల భైరవ మ్యూజిక్ సీన్ కి అవసరమైన చోటే వచ్చి పని చేసింది!! విశ్వప్రసాద్ గారి సినిమా టేస్ట్ టేస్ట్ అంటే ఇదే అని మళ్లీ గుర్తు చేశారు! మొత్తానికి ం మోగ్లీ సినిమా చూసాక “వైల్డ్” అనే మాటకి అర్థం అప్‌డేట్ అయింది! కంగ్రాట్స్ టీమ్ మోగ్లీ . ఇలాంటి సినిమాలు ఇంకా రావాలి. మనం థియేటర్ లో నవ్వుతూ బయటకి రావాలి‘ అని రాసుకొచ్చారు బండ్ల గణేశ్.





## 30 రోజుల పాటు అల్లం తింటే.

అల్లంతో లెక్కలేనన్నీ ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే అల్లాన్ని ఎన్నో వైద్యులకు ఔషధంగా కూడా వినియోగిస్తారని చెబుతున్నారు. అల్లంలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమెటరీ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. దీంతో ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చునని వివరిస్తున్నారు. పూర్తి డిటెల్స్‌కి వెళితే%ౌ

అల్లం రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తుంది. అల్లం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. అదనపు కొవ్వును కరిగించి బరువు తగ్గడంలో సహాయపడుతుందే కాకుండా, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆకలిని పెంచడంలో అల్లం బాగా సహాయ పడుతుంది.

ముఖ్యంగా చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు, తలనొప్పి, మైగ్రేన్, నడుంనొప్పి, వెన్నుపూస నొప్పి, మోకాలి నొప్పులు, జాయింట్ పెయిన్స్ వంటి సమస్యలను తగ్గించడానికి అల్లం బాగా పనిచేస్తుంది. ఇందులో నొప్పి, వాపును తగ్గించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. రోజుకు 2 నుంచి 5 గ్రాముల అల్లంను రెండు వారాల పాటు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

అల్లంతో కలిగే లాభాల్లో ముఖ్యంగా కీమోథెరపీ, రేడియోథెరపీ, క్యాన్సర్ బాధితులకు ఆకలి తగ్గిపోతుంది. అలాగే ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి కొన్నిసార్లు ఆకలిగా అనిపించదు. అలాంటివారికి నీళ్లల్లో నిమ్మరసం, అల్లం కలిపి ఇవ్వడం వల్ల ఆకలి పెరుగుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించి డయాబెటిక్ రోగులకు మేలు చేస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో అల్లం తినడం లేదా అల్లం నీరు తాగడం శరీర డిటాక్స్‌కు సహాయపడుతుంది.

ఒక నెలపాటు ప్రతిరోజూ అల్లం తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అల్లంలోని పదార్థాల వల్ల రక్తంలో ట్రైగ్లిజరైడ్‌ల పరిమాణం తగ్గుతుంది. అంతేకాదు.. ఇది చర్మాన్ని మెరిసేలా చేసి, జుట్టును బలంగా, ఒత్తుగా ఉంచుతుంది. ఒత్తిడిని తగ్గించి మనస్సును ప్రశాంతంగా ఉంచడంలో కూడా ఇది ఎంతో సహాయపడుతుంది. ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఈ సహజ ఔషధాన్ని మీ రోజువారీ జీవనశైలిలో చేర్చుకోవడం మంచిది.



## ఆ వ్యాధిగ్రస్తులకు దివ్వ ఔషదం.

ఈ మధ్య కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది మజ్జిగను తీసుకోవడం మానేశారు. కానీ వారికి తెలియని విషయం ఏంటంటే మజ్జిగతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మన తాతల కాలంలో చాలా మంది ఈ మజ్జిగను ఆహారంలో చేర్చుకోవడంతో ఆరోగ్యంగా, ఎలాంటి వ్యాధుల భారీన పడకుండా ఉండేవారు. మజ్జిగ మధుమేహ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉ ంటుంది. ఎందుకంటే ఇది రక్తంలో చక్కర స్థాయిను నియంత్రిండంతో పాటు శరీరానికి కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం వంటి అనేక పోషకాలను అందిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు మజ్జిగను తమ ఆహారంలో చేర్చుకుంటే ఆ సమస్యకు దూరం చేసుకోవచ్చు.మజ్జిగలో కరివేపాకు కలపడం

మన శరీరంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటే.. మన త్వరగా బలహీనంగా మారిపోతాం. అలాగే ఇది అనేక రకాల వ్యాధులకు దారి తీస్తుంది. ఒక వేళ మీరు అధిక చక్కెరతో బాధపడుతుంటే.. మీరు ఆహారంలో పెరుగుకు బదులుగా మజ్జిగను చేర్చుకోవడం ఉత్తమం. ఎందుకంటే మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. అయితే మజ్జిగలో కొన్ని కరివేపాకులు కలుపుకొని తాగడం వల్ల దాని ప్రయోజనాలను మరింత పొందే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.కరివేపాకు మజ్జిగ ప్రయోజనాలు కరివేపాకు కలిపిన మజ్జిగను తాగడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇందుకోసం మనం ఒక గ్లాసు మజ్జిగలో 10 నుండి 15 కరివేపాకు ఆకులు వేసి, మూతపెట్టి, దాదాపు 1 గంట పాటు అలాగే ఉంచాలి. ఆ తర్వాత దాన్ని ఆహారంలో కలిపి తీసుకున్నా, లేదా నేరుగా తాగినా వాటి ప్రయోజనాలు మనం పొందచ్చు. కరివేపాకు మీ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిచడంతో పాటు మూత్రపిండాల్లో రాళ్లకు కూడా తొలగిస్తుంది. అలాగే మన కంటి చూపును మెరుగు పరుస్తుంది. మీ జుట్టు సమస్యను తగ్గిస్తుంది.

గమనిక: పైన పేర్కొన్న సమాచారం కొన్ని నివేదికలు, ఇంటర్నెట్ ఆధారంగా అందించబడినవి. వీటిని టీవీ9 ధృవీకరించలేదు. వీటిని పాటించే ముందు సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

## 117కే సౌతాఫ్రికా ఆలౌట్

భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టీ20 సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో భారత బౌలర్లు తమ ప్రతాపం చూపించారు. ధర్మశాల వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. సిరీస్ 1-1తో సమంగా ఉన్న నేపథ్యంలో భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి ఆధిక్యం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మ్యాచ్‌కు టీమిండియా రెండు కీలక మార్పులతో దిగింది. జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్‌కు బదులుగా యువ ఆటగాళ్లు హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్‌లకు అవకాశం దక్కింది.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా జట్టుకు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. భారత బౌలర్లు మొదటి ఓవర్ నుంచే సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టారు. అర్ష్‌దీప్ సింగ్ మొదటి ఓవర్‌లోనే రీజా హెండ్రిక్స్‌ను అవుట్ చేయగా, ఆ తర్వాత హర్షిత్ రాణా గత మ్యాచ్‌లో బాగా ఆడిన క్వింటన్ డి కాక్‌ను, డెవాల్డ్ బ్రెవిస్‌ను వెంటవెంటనే పెవిలియన్ పంపాడు. దీంతో పవర్ ప్లే ముగిసేసరికి సౌత్ ఆఫ్రికా కేవలం 3 వికెట్లకు 25 పరుగులు మాత్రమే చేయగలిగింది. 11వ ఓవర్‌లో శివమ్ దూబే, కార్బిన్ బాష్ వికెట్ తీయడంతో 50 పరుగులు దాటకుండానే సగం జట్టు అవుటైంది.

ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా బంతితో చరిత్ర సృష్టించాడు. 7వ ఓవర్‌లో ట్రిస్టన్ స్టబ్స్ (9 పరుగులు) వికెట్ తీయడం ద్వారా హార్దిక్ పాండ్యా టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో తన 100వ వికెట్‌ను పూర్తి చేసుకున్నాడు. ఇప్పటికే 100 సిక్సర్లు కొట్టిన హార్దిక్, ఈ అరుదైన 100/100 డబుల్ రికార్డు సాధించిన తొలి భారతీయ ఆటగాడిగా నిలిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ మాత్రం క్రీజులో నిలబడి ఒంటరి పోరాటం చేశాడు. వరుణ్ చక్రవర్తి తన స్పిన్‌తో డోనోవన్ ఫెరీరా (20), మార్కో జాన్సెన్‌ల వికెట్లను తీశాడు.

కెప్టెన్ మార్క్‌రమ్ మాత్రం ధాటిగా ఆడి, 41 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 18వ ఓవర్‌లో హర్షిత్ రాణాపై రెండు ఫోర్లు, ఒక సిక్స్ కొట్టి స్కోరు వేగాన్ని పెంచడానికి ప్రయత్నించాడు. అయితే 19వ ఓవర్‌లో మార్క్‌రమ్ 61 పరుగుల వద్ద అర్ష్‌దీప్ సింగ్‌కు చిక్కడంతో సౌత్ ఆఫ్రికా ఇన్నింగ్స్ ముగిసింది. చివరికి, సౌతాఫ్రికా జట్టు 20 ఓవర్లలో 117 పరుగులకే ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌లో ఆధిక్యం సాధించడానికి టీమిండియా ముందు ఇప్పుడు 118 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంది.




## ఇరుజట్ల ప్లేయింగ్ ఎలెవన్ ఇదే

భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఈరోజు కీలకమైన మూడో మ్యాచ్ జరగనుంది. ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉంది. తొలి మ్యాచ్‌లో భారత్ 101 పరుగుల తేడాతో విజయం సాధించగా, రెండో టీ20లో సౌతాఫ్రికా 51 పరుగుల తేడాతో గెలిచింది. దీంతో ఈ రోజు మ్యాచ్ గెలిచి సిరీస్‌లో ఆధిక్యం సాధించాలని సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా ఉవ్విళ్లూరుతోంది. ధర్మశాల మైదానంలో సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.

సాయంత్రం 6:30 గంటలకు టాస్ జరిగింది. టాస్ గెలిచిన భారత జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ధర్మశాల మైదానంలో సాధారణంగా ముందుగా బ్యాటింగ్ చేయడం లాభదాయకం. ఇక్కడ చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ 2022లో జరిగింది. అప్పటి నుంచి ఇక్కడ జరిగిన 5 ఐపీఎల్ మ్యాచ్‌లలో నాలుగుసార్లు ముందుగా బ్యాటింగ్ చేసిన జట్లే విజయం సాధించాయి.ఆటగాళ్ల ఫామ్, రికార్డులు భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫామ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది టీ20 ఇంటర్నేషనల్‌లో సూర్యకుమార్ 8 సార్లు సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం కాగా, గిల్ 5 సార్లు సింగిల్ డిజిట్ స్కోర్ చేశాడు.ఈ ఫార్మాట్‌లో ఇప్పటికే తనను తాను నిరూపించుకున్న సంజు శాంసన్, గత రెండు మ్యాచ్‌లలో ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకోలేదు. ఈ మ్యాచ్‌లో విఫలమైన శుభ్‌మన్ గిల్ స్థానంలో కాకపోయినా, శివమ్ దూబే స్థానంలో సంజు శాంసన్‌కు అవకాశం దక్కవచ్చని అంచనా వేస్తున్నారు. భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 100 వికెట్ల మైలురాయికి కేవలం ఒక వికెట్ దూరంలో ఉన్నాడు. అలాగే, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి కూడా టీ20ఐలో 50 వికెట్లు పూర్తి చేయడానికి ఒక వికెట్ అవసరం.

సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టగల సామర్థ్యం ఉన్న స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను భారత జట్టు మేనేజ్‌మెంట్ పట్టించుకోవడం లేదు. ఎనిమిదో స్థానం వరకు బ్యాటింగ్ సామర్థ్యం ఉన్న ఆటగాడిని ఉంచాలని భావించడం వల్ల కుల్దీప్‌ను పక్కన పెడుతున్నారు. వరుణ్ చక్రవర్తితో పాటు కుల్దీప్‌ను ఆడిస్తే బ్యాటింగ్ బ్యాలెన్స్ దెబ్బతింటుందని భావిస్తున్నారు.

సౌతాఫ్రికా యువ బ్యాట్స్‌మెన్ డెవాల్డ్ బ్రెవిస్ ఈ ఏడాది టీ20 క్రికెట్‌లో 100 సిక్సర్లు కొట్టడానికి కేవలం నాలుగు సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఈ మైలురాయిని చేరుకుంటే, ఒక సంవత్సరంలో 100 ప్లస్ సిక్సర్లు కొట్టిన ఐదో ఆటగాడిగా, సౌత్ ఆఫ్రికా నుంచి రెండో ఆటగాడిగా (2024లో హెన్రిచ్ క్లాసెన్ తర్వాత) నిలుస్తాడు.

టీమ్ స్క్వాడ్‌లు భారత జట్టు (స్క్వాడ్): సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, శివమ్ దూబే, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, సంజు శాంసన్, కుల్దీప్ యాదవ్.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..